నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 30 అక్టోబర్ 2023 : పేజీలు 10



# చంద్రబాబుపై జైలులో కుట్ర జరుగుతోంది

**-జైలు అధికారులు చంద్రబాబు ఆరోగ్యం పై సరైన సమాచారం ఇవ్వట్లేదు**

**-మాజీ శాసనసభ్యులు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం భద్రతపై రాజమండ్రి జైల్లో పెద్ద కుట్ర జరుగుతోందని టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రాయచోటి పట్టణం హరినాథ వీధి వీరభద్ర దేవాలయం వెనుక వైపు 29వ వార్డులో ఆదివారం సాయంత్రం బాబుతో మేము భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యం భద్రతపై తెలుగుజాతి ఆందోళన ఉందని అన్నారు జైలు అధికారులు చంద్రబాబు ఆరోగ్యం పై సరైన సమాచారం ఇవ్వట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు చంద్రబాబును పరీక్షించి వైద్యులు ఇచ్చే నివేదికలను వెంటనే జడ్జికి అందజేయలేదని మండిపడ్డారు ఉద్దేశపూర్వకంగానే జైలు అధికారులు చంద్రబాబు వైద్య నివేదికలు జడ్జికి ఇవ్వడంలో ఆలస్యం చేస్తున్నారని ఆయన

మిగతా 2లో

**సామాజిక, సాధికారత, రాజ్యాధికారంలో భాగస్వామ్యం**

# వైసీపీ లక్ష్యం : ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** అన్ని వర్గాల అభివృద్ధి, రాజ్యాధికా రంలో భాగస్వామ్యం వైసీపీ లక్ష్యమని శాసనసభ్యులు రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ ఒక వైపు సామాజిక సాధికారతను సాధించి అందరికీ సమానమైన గౌరవాన్ని స్థాయిని ఇవ్వాలని వైసిపి ప్రభుత్వం ఆలోచిస్తుందని, అందుకే ప్రొద్దుటూరులో బస్సు యాత్ర చేపట్టాం, అనూహ్య స్పందన లభించిందని, దాదాపు 25వేల మంది ఈ సభకు తరలివచ్చారని వివరిం చారు. సభకు సీఎం జగన్ మోహన్ రెడ్డి హాజరుకా నప్పటికీ, వైసిపి బృందానికి విశేష ఆదరణ లభించిందని, వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారు కాబట్టే సభకు ప్రజలు తరలి వచ్చారని తెలిపారు. సభా సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసుల సహకారం మరువలేనిదని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బస్సు యాత్ర తోనే కాక, ప్రజల మద్దతు తమ పార్టీకి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో అందరు జీవించినట్లే ఆర్థిక అసమానతల తొలగి పేదలు జీవించాలని, రాష్ట్రంలో ఏ ఒక్కరూ కూడా అనా రోగ్యంతో మరణిం చకూడదు, ఆరోగ్య శ్రీ వచ్చిన తరువాత పేదల ఆరోగ్యాలు మెరు గుపడ్డాయని, విద్యా, న్యాయం, వైద్యం ప్రాముఖ్యత తెలిసి వైసిపి సంక్షేమ పథకాలు అమలు చేసిందని పేర్కొ న్నారు. రాజ్యా ధికారం ప్రాధాన్యత, ఈ ప్రయత్నాలలో భాగమే సామాజిక సాధికారత అని, బలహీన వర్గాలు పాలించబడుతున్నాయే తప్ప పాలించటం లేదని, అందుకే వైసిపి వారికి ప్రాధాన్యత ను ఇచ్చి అందరికీ అధికారం కట్టబెట్టిందని వివరించారు. సామాజిక సాధికారతకు ప్రతిబింబమే అట్టడుగు వర్గాలకు వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అగ్రవర్ణాలకు 30 శాతం మాత్రమే పేదరికం ఉందని, మిగితా వర్గాలలో 70 శాతం పేదలు ఉన్నారని పేర్కొన్నారు. రైతు భరోసా, విద్యా దీవెన, అమ్మ ఒడి, పెన్షన్, రుణ మాఫీ, నాడు నేడు మన బడి పథకాలు అన్ని వర్గాలకు అందాయని, కొన్ని పథకాలు బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ అమలు చేసినవే అని తెలిపారు. సామాజిక సాధికారత సాధించాలన్న జగన్ కోరికలు ప్రజలు కర్మ కర్త క్రియ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా బస్సు యాత్ర తుస్సుమంది

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**

**కడప మేజర్ న్యూస్:**వైకాపా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర తుస్సు మందని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం కడపలోని ఇందిరాభవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ వైకాపా సామాజిక బస్సు యాత్రను ప్రజల నుండి స్పందన లేదన్నారు. ఆ బస్సు యాత్ర హాస్యాస్పదమ



న్నారు. అమరావతికి చెందిన ఎస్సీ రైతుల చేతులకు బేడీలు వేసి ఎస్సీ,ఎస్టీ యాక్టు కింద వైకాపా కేసులు పెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కార్పోరేషన్లకు నిధులు లేక నిర్వీర్యమైందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచడం ద్వారా జగన్ ప్రభుత్వం బలహీన వర్గాల మీద మోయలేని ఆర్థిక భారం మోపిందన్నారు. సామాజిక సాధికారత గురించి మాట్లాడే నైతికహక్కు ఒక్క కాంగ్రెస్ కు మాత్రమే ఉందని, బిజెపి, టిడిపి, వైకాపా, జనసేన పార్టీలు ఆవిర్భావించక ముందే ఎస్సీ, ఎస్టీలకు రాజకీయాల్లో విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతున్నారు. బిసిలకు విద్యా, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 34 శాతం, మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ అన్నారు.

**- తులసిరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ లో చేరిక..**

కడప లోహియా నగర్ కు చెందిన నాగరాణి, సురేష్ బాబు, సుమంత్, విజయమ్మ, రమణమ్మ, రమాదేవి, ఓబులమ్మ, గుర్రప్ప, గుర్రమ్మ, కుమార్, లక్ష్మి, వెంకట సుబ్బమ్మ, రుతమ్మ, ప్రసాద్, అంజలి తదితరులు తులసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని సాదరాభిమానంగా ఆహ్వానం పలుకుతూ కాంగ్రెస్ పార్టీ కండువా ధరించారు.

**- సత్తార్ కు తులసిరెడ్డి పరామర్శ.**

కడప తాలుకా పోలీసు స్టేషన్ లో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్ ను ఆదివారం తులసిరెడ్డి పరామర్శించారు. నజీర్ అహ్మద్, చార్లెస్, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పుల్లయ్య, ఆరిఫుల్లా, శివ, సూర్యుడు, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, వినయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకులు అక్రమ అరెస్టు



కడప బ్యూరో మేజర్‌న్యూస్: కడప నగరంలోని యాకూబ్ సాబ్ మసీద్ గోడ కూల్చివేతను నిన్న రాత్రి అడ్డుకున్న కారణంగా రాత్రి ఏమీ చేయలేని ఈ వైసిపి ప్రభుత్వం ఈ డిప్యూటీ సీఎం అంజద్ భాష చెప్పినట్టువిని నిన్న రాత్రి కడప జిల్లా కలెక్టర్ కడప కమిషనర్ సోమవారం వరకు గడువు ఇస్తామని చెప్పి తీరా చూస్తే ఉదయాన్నే పోలీస్ వారిని పంపించి అనగా 29న ఉదయం 5.30 నిమిషాలుకు కడప వన్‌టౌన్ పోలీస్ వారు అన్యాయంగా ,అక్రమంగా కడప నియోజవర్గం మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు ని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది .

## ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం స్టేట్ ఆఫీస్ ఓపెనింగ్



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్:** ఆదివారం ఆఫీసు ప్రారంభం చేయడం జరిగింది ఈ యొక్క ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే చట్టాలను ప్రజల్లో అధికారులతో కలిసి సేవా స్వచ్ఛంద సంస్థలతో కలిసి ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు సహాయపడుతుంది తమ యొక్క హక్కులను ఎక్కడైనా కోల్పోయినప్పుడు వారికి సహాయంగా వారికి గైడెన్స్ ఇస్తూ వారి యొక్క హక్కులను చట్టరీతిగా కాపాడేందుకు ఈ సమస్త ముందుండి పనిచేస్తుందని ఈ ఆఫీస్ అడ్రస్ న్యూ ఆర్డిఓ ఆఫీస్ కన్స్ట్రక్షన్ ఆపోజిట్ సిద్ధవటం రోడ్డు బద్వేల్ కడప జిల్లా అని రాష్ట్ర ప్రెసిడెంట్ జి శ్రీనివాసులు గారు తెలిపారు ఈ యొక్క కార్యక్రమానికి ఆఫీస్ ఓపెనింగ్ చేసేందుకు ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ కడప జిల్లా అన్నమయ్య జిల్లా ఈడి వెంకటసుబ్బయ్య సార్ గారు చేతుల మీదుగా ఓపెన్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి హనుమంతు వెంకటరమణ సెక్రటరీ ఆనందరావు ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ స్టేట్ ఎడ్యుకేషన్ కమిటీ ప్రెసిడెంట్ కే ప్రవీణ్ కుమార్ గారు లీగల్ అడ్వకేట్ కొడవటి కంటి బాబు పసుపుల బాలు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జి రవిచంద్ర స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ చిరంజీవి స్టేట్ రెవెన్యూ కమిటీ ప్రెసిడెంట్ జి ప్రతాప్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెయిన్ బాడీ మెంబర్స్ కే రాజు జి మహేష్ ధర్మ వెంకటసుబ్బయ్య హర్ష పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా ఫైనాన్స్ సత్తార్ బై. చిన్న ఎన్ అఖిల్ బండి జకరయ్య. తుమ్మలపల్లె బాలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని టిడిపి పూజలు



**మైదుకూరు మేజర్ న్యూస్:** రాజ మహేంద్ర వరం జైల్లో ఉన్న తెదేపా జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఆరోగ్యం కుదుటపడాలని.. తక్షణం బెయిల్ రావాలనితిరిగి ముఖ్యమంత్రి కావాలని సాక్షాలు ఆధారాలు లేని కేసు నుండి కడిగిన ముత్యంలా బయటకు రావాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సద్బుద్ధి ప్రసాదించాలని మోకాళ్లపై నిలుచుకుని, ప్లకార్డులు తెలుగుదేశం పార్టీ జెండాలు చేతబట్టి, 101 టెంకాయలు కొట్టి ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామంలో వెలసిన రాయలసీమలో పేరుగాంచిన మహాకాళి అంకాలమ్మ తల్లికి ఆదివారం ఉదయం తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ ఆర్. వెంకటసుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత ఆర్.చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు బక్కన సునీల్, రెడ్యం నాగేశ్వరరెడ్డి రెడ్డి, ఇండ్ల వెంకట్ రెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, పుల్లలచెరువు భాస్కర్ రెడ్డి, బండి వెంకట సుబ్బారెడ్డి, తప్పెట కృష్ణారెడ్డి, తుమ్మల రామ సుబ్బారెడ్డి, దాసరి రవి ప్రసాద్ యాదవ్, చింతకుంట మహబూబ్ బాషా, మున్నెల్లి చిన్న, దాసరి బాల యాదవ్, వేమిరెడ్డి శివశంకర్ రెడ్డి,గువ్వల పెద్ద పుల్లయ్యపాటు పెద్ద ఎత్తున తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిని సన్నిధిలో బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్



మైదుకూరు మేజర్ న్యూస్:బ్రహ్మంగారిని సన్నిధిలో బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు దర్శించుకున్నారు. ఆయన వెంట వజ్రాల బ్రహ్మయ్య, బుసెట్టి సుధాకర్, చంద్రకాంతం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై బనాయించిన అక్రమకేసు కొట్టివేయాలి

## - టిడిపి సీనియర్ నాయకుడు మహమ్మద్ షబ్బీర్

**వేంపల్లె మేజర్ న్యూస్:** టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నిజం గెలవాలి..జగనాసురిడికి కళ్లు తెరిపిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టిడిపి సీనియర్ నాయకుడు మహమ్మద్ షబ్బీర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక గండిరోడ్డులో టిడిపి నాయకులతో కలిసి ఆయన కళ్లకు గంతలు కట్టుకుని, ప్లేకార్డులు పట్టుకుని నిరసన ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం చంద్రబాబును అక్రమఅరెస్టు చేసి నేటికి 51 రోజు గడుస్తుందని, ఆయనకు బెయిల్ రాకుండా వైకాపా ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. ఇలాంటి నియంతృత్వ ప్రభుత్వం దేశంలో ఎక్కడా ఉండదన్నారు. చంద్రబాబు అనారోగ్య రిత్య వెంటనే బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అలాగే వైకాపా ప్రభుత్వం కళ్లు తెరిచి, చంద్రబాబుపై బనాయించిన అక్రమకేసును కొట్టివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే వైకాపా ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పివి రమణ, తిప్పారెడ్డి, నాగభూషణం, అల్లాబకష్, కాటా రామయ్య, షరీఫ్, హబిబ్, లాడెన్, యుగంధర్, వేణుగోపాల్ రెడ్డి, జిలాన్, చిన్న, ఆచారి, పకీరప్ప, మహబూబ్ బాషా తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఆగిపోయిన జగనన్న కాలనీ నిర్మాణాలు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని టేకురుపేట గ్రామ పంచాయతీలో జగనన్న కాలనీలలో నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నవరత్నాలలో భాగంగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేయాలని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి జగనన్న ప్రభుత్వ కాలంలో ఇల్లు నిర్మించుకునే వీలు కల్పించినను ముఖ్యమంత్రి లక్ష్యం నెరవేరలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.జగనన్న కాలనీలో రెండు మోటర్లు ఏర్పాటు చేసినను ఒకటి పూర్తిగా పాడైపోయి రెండు నెలల నుంచిపనిచేయడం లేదని,మరొక మోటర్ పనిచేస్తున్న పైపులు లేక పూర్తిగా దెబ్బ తినడంతో నిర్మాణాలకు పూర్తిగా ఆటంకం ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్కన కాలనీ కెళ్ళిపోవడం వల్ల కాలనీలో నివాసం ఉంటున్న వారు తాగడానికి అవసరాలకు నీరు లేక సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీకి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీలో 100కు పైగా నిర్మాణాలు చేపట్టవలసి ఉండగా కొన్ని మాత్రమే నిర్మించబడి కొన్ని అసంపూర్తిగా ఆగిపోయాయి. సింటెక్స్ ట్యాంకులు ఎక్కడో దూరంగా పారవేయబడి ఉన్నాయి.ముళ్ళ కంపలతో నిండిపోయి ఉండి కనీస వసతులు లేక కాలనీ నిర్మాణాలు ఆగిపోయినట్లు స్థానికులు తెలియజేస్తున్నారు.సంబంధిత అధికారులు కలగజేసుకొని సమస్యలను పరిష్కరిస్తున్నట్లయితే కాలనీ నిర్మాణం పూర్తవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రబాబుపై జైల్లో కుట్ర జరుగుతోంది

**(మొదటి పేజీ తరువాయి)**అన్నారు వైసిపి సానుభూతిపరులను జైల్లో వైద్యాధికారులుగా నియమించారన్నారు. చంద్రబాబు ఆరోగ్యం పై తప్పుడు నివేదిక అందిస్తున్నారని ఆయన మండిపడ్డారు త్రిభురమైన నేరాలు చేసినటువంటి నేరస్తులు చాలామంది రాజమండ్రి జైల్లోనే ఉన్నారన్న ఆయన చంద్రబాబు నాయుడు చనిపోతారని వైసీపీ ఎంపీలు బాహటంగా చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు గారు తన లేఖలో ప్రస్తావించిన అంశాలన్నీ నిజాలేనని జైలు అధికారులు కూడా లేఖలోని అంశాలు నిజం అని చెప్పారని పేర్కొన్నారు చంద్రబాబు అరెస్టై 50 రోజులు అయినా రాజమహేంద్రవరం జైలు పై డ్రోన్ ఎగరవేసిన వారు ఎవరో ఇప్పటివరకు గుర్తించలేదని ఆయన పేర్కొన్నారు ఈ విషయంలో ప్రభుత్వ పెద్ద రాస్తా ఉందని ఆరోపించారు దీంతోపాటు ఒక ఖైదీ బటన్ కెమెరాతో జైల్లోకి రావడం జైలు అధికారుల భద్రత వైఫల్యం అన్నారు ఆయన గంజాయి రవాణా చేసే వ్యక్తి బటన్ కెమెరా పెట్టుకొని లోపలికి ఎలా వస్తారు అని ఆయన ప్రశ్నించారు రాజకీయ కక్షాలకు పోలీసులను ప్రభుత్వ అధికారులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ,వక్స్ బోర్డ్ మాజీ సభ్యులు అమీర్ జాన్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ ఎస్.కే.హుస్సేన్,రామకృష్ణ గౌడ్‌హుస్సేన్, సుబహాన్, మంజూర్, ఆట్టావుళ్ళ,జావీద్ మాసాపేట శివారెడ్డి, వలి, చాన్ భాషా, మహబూబ్ వలి, సాయి,హుస్సేన్, అమావాస్య రెడ్డెయ్య మంజూరు, కొట్టే చలపతి,రషీద్,సర్దార్ అలీ ఖాన్,గ్రందే గంగాదర్,కిరణ్,ఇలియాజ్, హాజీ,మన్సూర్,ఫారూక్,శివారెడ్డి,రెహమాన్, ఇస్మాయిల్ తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు,యువత తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యలు తెలుసు కోవాడానికి ప్రజల వద్దకు టిడిపి నాయకులు నరహరి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులునరహరి తెలుగుదేశం పార్టీ పటిష్టతపై దృష్టిసాధిసూ ఆదివారంపలు కార్యక్రమాలను తెల్లవారుజాము నుండే శ్రీకారం చుట్టారు. ముందుగా రాజంపేట జూనియర్ కళాశాల క్రీడా మైదానానికి వెళ్లి మార్నింగ్ వాక్ చేస్తూ అందరితో కలిసి మాట్లాడి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి తెలియజేస్తూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారి చేత టిడిపి విజయ సంకేతాన్ని తీసుకున్నారు. తదనంతరం బ్రాహ్మణపల్లి సమీపంలో ఎండిపోయిన పళ్ళతోటలను భూగర్భ జలాలు లేక ఎండిపోయిన బీడు భూములను ,అన్నమయ్య ప్రాజెక్టు తెగి పోవడం వల్ల నిరుపయోగంగా మారిన కాలువలను పరిశీలించారు. ఎండిపోతున్న అరటి తోటలను పరిశీలించి సంబంధిత రైతులతో వారు ఈతి బాధలు తెలుసుకున్నారు .ఈ సందర్భంగా రైతులు జగన్ ప్రభుత్వం రైతులు పై చూపుతున్న వివక్షతపై తూర్పారబట్టారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలను అన్నిటినీ పరిశీలిస్తామని గంటా నరహరి వారికి హామీ ఇచ్చారు.తదనంతరం కడప ఉమ్మడి జిల్లాలో నీతి నిజాయితీకి మారుపేరు గా ఉన్న మాజీ మండలాధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ పారాసుబ్బానాయుడు స్వగృహానికి వెళ్లారు . ఈ కార్యక్రమంలో రాజంపేట మండల టిడిపి అధ్యక్షులు గన్నేసుబ్బ నరసింహులు నాయుడు పాల్గొన్నారు.

## 8 మంది జూదరులు అరెస్టు



**వేంపల్లె మేజర్ న్యూస్:** 8 మంది జూదరులను అరెస్టు చేసినట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వెల్లడించారు. ఆదివారం స్థానిక పులివెందుల రోడ్డు ప్రాంతాల్లో జూదం ఆడుతున్న వారిపై ఎస్సై తిరుపాల్ నాయక్ మరియు సిబ్బంది దాడులు నిర్వహించారు. అనంతరం వారి వద్ద ఉన్న సుమారు రూ. 1 లక్ష 53 వేలు నగదును స్వాధీనం చేసుకుని, వారిని స్టేషన్ తరలించామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. మట్కా, జూదం, అక్రమమద్యం, నాటుసారా తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు మధుసూదనవర్మ, ఆంజనేయులు, కానిస్టేబుల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మెడికల్ రిప్రజెంటేటివ్ మృతి

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మెడికల్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తున్న ఓ వ్యక్తి మదనపల్లిలో ఆదివారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందాడు. ఈ విషాదకర ఘటనపై మృతుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన



వివరాలు ఇలా వున్నాయి. మదనపల్లి పట్టణం పోస్టల్ అండ్ టెలికం కాలనీలో కాపురం ఉంటున్న కదిరెప్ప కొడుకు ఎం శ్యామ్ 46 మెడికల్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తూ భార్య విమల కుమార్తెను పోషించుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఏం జరిగిందో ఏమో భార్య విమల స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్స్ డ్యూటీకి వెళ్లడంతో ఇంటిపట్టునే ఉన్న శ్యామ్ ఆదివారం రాత్రి ఇంట్లో ఉన్న మోల్డింగ్ కమిటీ ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుల్ని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించే లోపే శ్యామ్ కన్నుమూశాడు. శ్యామ్ మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు బంధువులు జిల్లా ఆస్పత్రికి చేరుకుని కన్నీరు నీరుగా విలపించారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఘటనపై ఒకటవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా ఒకరి పరిస్థితి విషమించింది. ఘటనకు సంబంధించి బి కొత్తకోట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కనిగల తోపులో కాపురం ఉంటున్న రైతు ముదివేడు జంగన్న (63) భోజనం చేసి రాత్రి పదిన్నర గంటల సమయంలో ఇంటిముందు ఉన్న రోడ్డు పైకి వచ్చాడు. అదే సమయంలో మొలకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన బావాజీ 34, దాదా పీర్ 34 లు సొంత పని మీద మదనపల్లికి బైక్ లో వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా గోళ్ళ తోపులో ఇంటి ముందు రోడ్డుపై నిలబడి ఉన్న రైతు చంగన్నను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకిచేరుకున్న చంగన్నతోపాటు ప్రమాదానికి కారణమైన బావాజీ, దాదా పీరులను స్థానికులు 108 వాహనంలో చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్లు ముగ్గురికి మెరుగైన వైద్యం అందించి వారిలో రైతు చెంగన్న పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు వెళ్లాలని సూచించారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేయడం బాధాకరం, : బిజెపి జిల్లా అధ్యక్షులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** కావలిలో డ్యూటీలో ఉన్న బస్సు డ్రైవర్ వైయస్సార్ పార్టీకి చెందిన గుండాలు దాడి చాలా బాధాకరం మని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సాయి లోకేష్ కుమార్ గారు అన్నారు ఆదివారం రాజంపేట ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆర్టీసీ ఉద్యోగులకు భారతీయ జనతా పార్టీ తరఫున సంఫీుభావం తెలిపినారు ఈ దాడి సన్నివేశాన్ని చూస్తుంటే మనము ఈ సమాజంలో ఉన్నామా అనిపిస్తుంది సభ్య సమాజంలో తలదించుకునేలా డ్రైవర్ (డ్యూటీ లో ఉన్నప్పుడు ) పై దాడి చేయడమే కాక వారిస్తున్న కింద పడిపోయిన ఉద్యోగిపై కాళ్లతో పొట్టపై బలంగా ఎగిరెగిరి చాలా ఇటువంటి రౌడీ లాంటి గుండాలను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ విషయమై రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి కి విన్నవించి బిజెపి గారికి ఈ విషయంపై లేక రాయమని విన్నవిస్తున్నాను ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భారతీయ జనతా పార్టీ పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ ప్రభావతమ్మ గసీనియర్ నాయకులు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో మానవత్వం కలిగి ఉండాలి



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** మానవత సంస్థ నెలవారీ సమావేశం అధ్యక్షులు వెంకట్రామి రెడ్డి,సెక్రెటరీ వెంకట్రమణ నాయుడు,రాయచోటి మానవత చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి అధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రతిభా జూనియర్ కళాశాల నందు నిర్వహించారు.ఈ సమావేశానికి కెనరా బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్,శ్రీ షిర్డీ సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి గారు మానవత సంస్థను ఏర్పాటు చేసి ఒక ఉన్నతమైన ఆశయం తో నిర్భాగ్యులకు సేవ చేస్తుండడం చాలా సంతోష దాయకమన్నారు.మానవత సంస్థ లో స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకోవడంతో పాటు సంస్థ ఆర్థికాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు పవన్ కుమార్,మనోజ్ కుమార్ రెడ్డి లు.2023-24 సవత్సరానికి సంబందించి ప్రస్తుత అధ్యక్షులు చింతం రెడ్డి వెంకట్రామి రెడ్డి 250 సభ్యత్వాలు నమోదు చేసినందుకు వారికి మానవత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు ముఖ్య అతిథులుగా హాజరైన వారికి మానవత కుటుంబ సభ్యులు దుస్సాలవతో సన్మానించి మానవత జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందం రెడ్డి,శ్రీధర్ రెడ్డి,మస్తాన్,మహబూబ్ బాషా,తాతిరెడ్డి,సుదర్శన్ రెడ్డి,జయచంద్ర రెడ్డి,విల్వా పతి రెడ్డి,నాగరాజ,పి ఈ టి మనోహర్ రెడ్డి,విశ్వనాథ రెడ్డితదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు ఆపన్న హస్తం



**వల్లూరు మేజర్ న్యూస్:** పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠం కు వెళ్లే దారిలో ఉన్న ఘాట్ రోడ్డులో ఉన్న మూగజీవాలకు పండ్లు మంచినీళ్లు ఆదివారం సరఫరా చేశారు. వల్లూరు మండలంలోని బీచ్ వారి పల్లెకు చెందిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి మూగజీవాలకు ఆపన్న హస్తం అందించారు. ప్రస్తుతం వర్షాలు లేక తినేందుకు ఆహారం మంచినీళ్లు దొరక్క మూగజీవాలు అల్లాడిపోతున్నాయి. ఈ తరుణంలో ఘాట్ రోడ్ లో ఉన్న ఆవులు కోతులకు అరటి, టమోటా పండ్లు మంచినీళ్లు అందించి వాటికి సేద తీర్చారు. మూగజీవాలను ఆదుకునేంత పుణ్యం మరొకటి ఉండదని ప్రజల భావిస్తారు ఆ ఘాట్ రోడ్ లోనే ఉన్న మూగజీవాలు ఆహారం కోసం అటు ఇటు పరిగెత్తుతూ ఉంటాయి బ్రహ్మంగారిమఠంలోని మద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ని దర్శించుకునేందుకు ఆ ఘాట్ రోడ్లో వెళ్లే వాహనదారులు వాటికి పండ్లు పలహారాలు అందిస్తూ ఉంటారు వారు అందించే ఆహారం కోసం వేచి ఉంటాయి వాటికి అనుకున్నంత ఆహారం దొరక్క ఆ మూగజీవాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇది గమనించిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ తమ వంతు ఈ మూగజీవాలకు ఆహారం అందించాలనే సేవా దృక్పథంతో అక్కడికి వెళ్లడం జరిగింది, ఈ సేవ కార్యక్రమంలో శ్రీరామ స్వరాజ్య బృంద అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి, శ్రీ వెంకటలక్ష్మి చార్టబుల్ ట్రస్ట్ సభ్యులు సునీల్ రెడ్డి, గంగరాజు, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ పునః నిర్మాణానికి రూ.52,000లు విరాళం



**గుర్రం కొండ మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం, చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న రెడ్డమ్మ దేవత దేవస్థాన ఆలయపునర్నిర్మాణమునకు కర్నూలు వాస్తవ్యులు వాణి, తలారి వెంకటేష్ , వారి కుమార్తె చిరంజీవి .వెంకట తన్విత పేరు న రూ.52,000/లు .విరాళంగా అందించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, ఆశీర్వాదము అందజేశారు. ఈ మొత్తాన్ని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వాయల్పాడు నందు ఆలయ ఖాతా కు జమ చేయబడునని ,.ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఈవో మంజుల ధన్యవాదాలు తెలియజేశారు.

## ముగ్గురాయ వాహనాలును కట్టడి చేయండి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీ ఎండీసీలో ముగ్గు రాయిని రవాణా చేసేటప్పుడు లారీ పైన కప్పు లేకుండా వెళుతున్న సమయంలో లారీ నుంచి వచ్చే దుమ్ము, ధూళి వెనక వెళ్లే పాదచారులకు విద్యార్థులకు గ్రామస్తులకు పయాణికులకు చాలా ఇబ్బందులు కలిగిస్తున్నారు. మంగంపేటలోని చెన్నకేశవు లు గుడి నుంచి అగ్రహారం లోనికి వెళ్లాలంటే ముగ్గురాయి లారీలతో నరకం అనుభవి స్తున్నామని, ప్రయాణికులు చాలా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకో వాలని ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు.

## వర్షాలు కురిపించు కోనేటి గంగమ్మ

**రాజుపాళెం మేజర్ న్యూస్:** ఎండిపోతున్న పంటలకు సమృద్ధిగా వర్షాలు కురిసి కాపాడు తల్లి అంటూ ఆదివారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న కోనేటి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తప్పెట్ల సందడితో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని కోనేటి గంగమ్మ వద్దకు చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురవనప్పుడు గ్రామ దేవత గంగమ్మకు ఇలా పూజలు నిర్వహిస్తే వర్షాలు కురుస్తాయని అనాది నుంచి ప్రజల నమ్మకం ముందుగా గ్రామంలోని గ్రామదేవతలు అంకాలమ్మ, పెద్దమ్మ, గంగమ్మ శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ కోదండరామస్వామి. హై స్కూల్ వద్ద ఉన్న శివాలయం రామాలయం ,రామాపురం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కోనేటి గంగమ్మను దర్శించుకున్నారు. ఈ క్రమంలో వర్షాలు కురవాలని మండలంలోని గ్రామదేవతలకు ఆయా గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు ఆలయాల్లో భజన సంకీర్తనలు చేస్తున్నారు



## ఏపిరెడ్డి సంఘము వైయస్ఆర్ జిల్లా అధ్యక్షులుగా నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

### - రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర రెడ్డి





**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా నూతన అధ్యక్షులుగా నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి,ఎ పి రెడ్డి సంఘము రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులుగా నల్లదిమ్మ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డిని రాష్ట్ర అధ్యక్షులు నరేష్ కుమార్ రెడ్డి తిరుపతిలో ఆదివారం నియమించారు. తిరుపతిలోని రెడ్డి భవనంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.రెడ్ల సమస్యలపై చర్చించడం జరిగింది. పలువురిని కార్యవర్గంలో నియమించడం జరిగినది, వైయస్సార్ జిల్లా అధ్యక్షులుగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులుగా వెంకటేశ్వర రెడ్డిని, నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా గుద్దేటి రామ మనోహర్ రెడ్డి, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సానంరెడ్డి సుహాసినిరెడ్డి ని, నియమించారు. కార్యక్రమంలో కాసిరెడ్డి నాయన మండలం సాయి శెట్టి పల్లె గ్రామానికి చెందిన యం. రామ భూపాల్ రెడ్డి ,దువ్వూరు మండలం నుంచి రెడ్డి సంఘం నాయకులు అమ్మిరెడ్డి వెంకట నాగిరెడ్డి, భూమిరెడ్డిపల్లె వెంకట శివారెడ్డి, ఇరగంరెడ్డి వీరారెడ్డి, అమ్మిరెడ్డి కొండారెడ్డి, తుమ్మల కొండారెడ్డి, బొమ్ము లక్ష్మీ పుల్లారెడ్డి, నారుపల్లె లక్ష్మీ నారాయణ రెడ్డి, మద్దా నారాయణ రెడ్డి, ఇరగంరెడ్డి వరదారెడ్డి,పోలక సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కోనేటి ప్రతాప్ రెడ్డి



**పుల్లంపేట మేజర్ న్యూస్ :** బిజెపి టెక్నికల్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోనేటి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని డిసిసి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ సమక్షంలో, కోడూరు నియోజవర్గం కాంగ్రెస్ మహిళా నాయకురాలు గోసాలదేవి, పిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య ఆధ్వర్యంలో పార్టీ మూడు రంగుల కండువా కప్పుకున్నారు. పుల్లంపేట మండలం, అనంత పల్లెకు చెందిన ప్రతాపరెడ్డి ఉమ్మడి కడప జిల్లాలో బిజెపిలో ముఖ్య నాయకుడిగా ఉంటూ పుల్లంపేట పరిధిలోని గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో చక్రం తిప్పిన నాయకుడుగా ప్రస్థిద్ధి.ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మతతత్వ పార్టీలో కుల,మత రాజకీయాలు చేయలేక, అన్ని కులాలు, అన్ని మతాలకు, ప్రాంతాలకు కలుపుకుపోయే ఏకైక పార్టీ కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రసంగాలపట్ల ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీ లో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతనానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెన్న కృష్ణ, ఖాదర్, రమణ, నూరుల్లా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైఎస్ఆర్సిపిలోనికి 25 కుటుంబాలు చేరిక

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** నగరంలోని మహేశ్వర కాలికి చెందిన జి సంతోష్ రెడ్డి తో పాటు మరో 24 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో నుండి వైఎస్ఆర్సిపి కండువా కప్పుకున్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి రెడ్డి ఆదివారం పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు సారెడ్డి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోనికి చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిట్వేలు మండలం రాచపల్లి వాసికి ప్రపంచ అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాలో చోటు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంఅమెరికా స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రకటించిన ప్రపంచ అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాలో వరుసగా నాలుగవసారి చోటు పొందిన ఆచార్య చక్రవర్తుల శివకృష్ణం రాజు పుట్టిన గ్రామం యం రాచపల్లికి, చిట్వేలి మండలానికి మణిహారంగా నిలిచారు.చక్రవర్తుల రాజేంద్ర రాజు,కళావతిల మొదటి సంతానం అతను 32 సంవత్సరాలు నిండని తాను గణితంలో డాక్టరేట్ పట్టా పొంది సౌత్ కొరియాలోని ప్రపంచ ప్రసిద్ధి పొందిన "హనయాంగ్" విశ్వవిద్యాలయం విజిటింగ్ రీచర్చర్ గాను, బెంగుళూరు గీతం విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. "అప్లైడ్ మ్యాథమెటిక్స్' విభాగంలో నిరంతరం పరిశోధన చేస్తూ తన ప్రచురణలకు అత్యధిక ప్రజాదరణ లభించడంతో వరుసగా నాలుగవసారి అమెరికా స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ ప్రకటించే అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో తాను నిలిచారు.తన చదువు స్థానిక చిట్వేలి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, పుల్లంపేట నందు ఇంటర్మీడియట్,డిగ్రీ పీజీ తిరుపతి యూనివర్సిటీ, డాక్టర్ రేట్ ను వేలూరులో పొందిన తానుబీ బెంగళూరులో గీతం యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తూ ఇతరులకు డాక్టరేట్ ఇచ్చే స్థాయికి చేరడం నిజంగా గ్రామానికే కాదు మండలానికి కూడా గర్వకారణమని పిలవక మానదు. ఈ క్రమంలో రైల్వే కోడూరు మండలం సి.కమ్మపల్లికి చెందిన మద్దిన.దినేష్ మ్యాథమెటిక్స్ విభాగంలో గీతం యూనివర్సిటీ నుంచి శివ కృష్ణంరాజు ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు శనివారం డాక్టరేట్ పట్టాను పొందినట్లు తెలపడంతో డాక్టర్ శివకృష్ణరాజు గొప్పతనం చిట్వేలి కే కాక కోడూరు వ్యాప్తంగా వ్యాపించింది. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అతనికి చదువుపై ఉన్న మక్కువను గుర్తించి ఎదుగుదలకు ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లి గ్రామంలో ఉండే తన మేనమామ దాసనపు ప్రకాశం రాజు,అత్త భాగ్యలక్ష్మి,వారి కుమారులు సత్యనారాయణ రాజు గంగురాజు (బుజ్జి) వారి ప్రోత్సాహం సహాయం మరువలేనిదని శివ కృష్ణంరాజు సోదరుడు చక్రవర్తుల వరుణ్ కుమార్ రాజు తెలియపరిచారు.అతని ఎదుగుదలకు అభినందిస్తూ చిట్వేలి మండల ప్రజలు డాక్టర్ చక్రవర్తుల శివ కృష్ణంరాజు ను అభినందించారు.

## తపాల సేవలు ప్రజలందరికీ చేరువ చేయాలి



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పోస్టల్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ (అసిస్టెంట్ పోస్టల్ సూపర్డెంటల్) గా పదోన్నతి పొందిన డి అహమ్మద్ హుస్సేన్ సన్మాన సభ కడప డివిజన్ పోస్టల్ సూపర్ డెంట్ జి రాజేష్ గారి ఆధ్వర్యంలో బద్వేల్లో తపాలా ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బద్వేల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పై వచ్చిన వై నాగవేణికి ఆహ్వానం పలికారు బద్వేల్ సబ్ డివిజన్ తపాలా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజేష్ తపాలా సేవలు ప్రజలందరికీ చేరువ చేయచేయాల ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు 30వ తేదీ వరకు జరుగునున్న అకౌంట్స్ ఓపెనింగ్ డ్రైవ్ లో అందరూ ఇంటింటికి తిరిగి కొత్త అకౌంట్లను తెరిచి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు పదోన్నతి పొందిన ఇద్దరూ అధికారులకు ప్రశంసలు పత్రాలను అందజేశారు కార్యక్రమంలో బద్వేల్ పరిధిలోని సబ్ పోస్ట్ మాస్టర్లు, బ్రాంచి పోస్టుమాస్టర్లు, సిబ్బంది పాల్గొని తపాలా శాఖ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు

## ఛాంపియన్ ఐరన్ మాన్ ఐఆర్ఎస్‌కి సన్మానం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు ఆఫ్ మారథాన్ రన్ ఫర్ యూనిటీ సందర్భంగా వి. రామ్ నాథ్ రెడ్డి ఐఆర్ఎస్ కి స్థానిక ఇన్నర్ మిల్ క్లబ్ వారు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎల్. సరస్వతి రెడ్డి సెక్రెటరీ పి .ఉషారాణి బి.భారతి .పి రాజ్యలక్ష్మి, డి.సునంద, ఎం.తనుజ .వి.సుస్మిత ఇతరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎల్. సరస్వతి రెడ్డి మాట్లాడుతూ వి. రామనాథరెడ్డి చేసిన సేవలను కొనియాడారు ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లలకు, పెద్దలకు ఆరోగ్యము, ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంచుతుందని తెలిపారు.

## బెనర్జీని పరామర్శించిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి శనివారం మచ్చు కత్తితో చేసిన దాడిలో తీవ్రంగా గాయపడ్డ వైఎస్ఆర్సిపి కార్యకర్త బెనర్జీని ఆదివారం కెవిఆర్ హాస్పిటల్ నందు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పరామర్శించారు. సామాజిక సాధికారిక బస్సు యాత్ర పనులలో నిమగ్నమైన బెనర్జీపై కత్తులతో విచక్షణారహితంగా తెలుగు యువత అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి దాడి చేశారు.



## సిద్ధి వినాయక ఎంటర్ప్రైజెస్ కార్యాలయం ప్రారంభం

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** సిద్ధవటం రోడ్డు న్యూ ఆర్డీవో ఆఫీస్ కన్స్ట్రక్షన్ జరుగుతున్నటువంటి ఆఫీస్ ఆపోజిట్ సిద్ధి వినాయక ఎంటర్ప్రైజెస్ అని చెప్పే ఆఫీసు ఓపెన్ ఈ ఆఫీస్ నందు అందిస్తున్నటువంటి సర్వీస్ పెద్ద పెద్ద కంపెనీలకు పెద్దపెద్ద హాస్పిటల్కు పెద్ద పెద్ద గవర్నమెంట్ ప్రవేట్ సెక్టర్లకు మ్యాన్ పవర్ అందించడం అనగా అక్కడ అవసర నిమిత్తమై వర్కర్స్ ను మా సిద్ధి వినాయక ఎంటర్ప్రైజెస్ తరఫున ఉద్యోగాలు చూపించడం అలాగే ఈ సిద్ధి వినాయక ఎంటర్ప్రైజెస్ నుంచి తుమ్మ కర్ర జామాయిల్ కర్ర కంపెనీలకు ఇతర అవసరాల కోసం ఎవరికైనా అవసరమైతే వాళ్లకు సప్లై చేయడం ఏదైనా గవర్నమెంట్ ప్రవేట్ సెక్టార్లలో కాంట్రాక్టు వర్క్ చేయడం ఈ విధంగా పలు రకాలుగా పదిమందికి బ్రతుకు తెరువు చూపించడమే మా లక్ష్యం అని సిద్ధి వినాయక ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ గొల్లపల్లి శ్రీనివాసులు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమానికి ఆఫీస్ ఓపెనింగ్ కు ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ కడప జిల్లా అండ్ అన్నమయ్య జిల్లా ఈడి %ఎ%. వెంకటసుబ్బయ్య చేతులు మీదుగా రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి సిద్ధి వినాయక ఎంటర్ప్రైజెస్ స్టాఫ్ స్టేట్ అకౌంటెంట్ ధర్మ ఆఫీస్ ఇంచార్జ్ హర్ష ఆఫీస్ వర్క్ ఇంచార్జ్ వెంకటసుబ్బయ్య ఇంకా ఆఫీస్ స్టాఫ్ తదితరులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది



# రుద్ర పాదం దర్శించుకున్న హైకోర్టు జడ్జి

## పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు - ఆలయ మర్యాదలతో స్వాగతం..



**వల్లూరు మేజర్‌న్యూస్:** రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన పుష్పగిరి పుణ్యక్షేత్రాన్ని ఆదివారం ఏపీ హైకోర్టు జడ్జి దుర్గా ప్రసాదరావు కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అధికారులు అర్చకులు స్వాగతం పలికారు. గాలిగోపురం దిగువ ఉన్న రుద్ర పాదమును దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ చెన్నకేశవ స్వామి ప్రత్యేక పూజలలో హైకోర్టు జడ్జి పాల్గొన్నారు. కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ రాజ్యలక్ష్మి దేవి అమ్మవారు, శ్రీ ఆంజనేయ స్వామి వారికి కూడా ప్రత్యేక పూజలు చేశారు .ఆలయ విశిష్టతను ఆలయ అర్చకులు సుమంత్ కుమార్ దీక్షితులు వివరించారు. హైకోర్టు జడ్జికి స్వామి వారి శేష వస్త్రం తో సత్కరించి స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందజేశారు. ఈ పురాతన ఆలయ శిల్పకళా నైపుణ్యం హైకోర్టు జడ్జిని అబ్బురపరిచింది. ఎంతో అద్భుతంగా ఉన్న ఆ శిల్పాలను పరిశీలించారు. ఇక్కడ గిరి ప్రదక్షణ యొక్క ప్రాముఖ్యతను గిరి ప్రదక్షణ ధర్మ పరిరక్షణ సభ్యులు హైకోర్టు జడ్జికి వివరించారు. గిరి ప్రదక్షణ మెమొంటో అందజేసి శాలవతో జడ్జికి సత్కారం చేశారు. అదేవిధంగా పంచనదీక్షేత్రానికి





అవలివైపు ఉన్న గ్రామానికి మధ్యలో ఉన్న నదిపై బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రయత్నాలుచేస్తున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలోవల్లూరుతహశిల్దార్ శంకర్ రావు, వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న, ఆలయ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, ఈవో శ్రీధర్, పురావస్తు శాఖ సిబ్బంది, గిరిప్రదక్షిణ ధర్మ పరిరక్షణ సభ్యులు సట్టి భారవి, గాంధీ, బాలకృష్ణ, భాస్కర్ ,వరప్రసాద్ సత్యనారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు..




# క్రీడాస్ఫూర్తిని అలవరచుకోవాలి

## ఐర్ఎస్ అధికారి వుండేల రామనాథరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ ఐక్యతాదినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఐరన్ మ్యాన్ రన్ ఫర్ యూనిటీ సందర్భంగా ఆదివారం రాయల్ కౌంటీ బైపాస్ వద్ద సేవాంష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్-2023 విజయవంతమైంది. ఈ హాఫ్ మారథాన్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, కేరళ, కర్నాటక ప్రాంతాల క్రీడాకారులతో పాటు కెన్యా దేశానికి చెందిన అథ్లెట్లు, క్రీడాకారులు 2800 మంది ఉత్సహంగా పాల్గొని తమ ప్రతిభతో అందరిని ఆకట్టుకున్నారు. మారథాన్ నిర్వాహక కమిటీ చైర్మన్, ఐఆర్ఎస్ అధికారి ఉండేల రామనాథరెడ్డి మాట్లాడుతూ పెద్ద పెద్ద పట్టణాల్లో మాత్రమే నిర్వహించే హాఫ్ మారథాన్ ను పట్టణంలో రెండవ సారి విజయ వం తంగా నిర్వహించామన్నారు. క్రీడాకారుల్లో పోటీతత్వాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రజల్లో ఆరోగ్యం పట్ల శ్రద్దను పెంచేందుకు, పట్టణ, గ్రామీణ క్రీడాకారుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీసేందుకు మారథాన్ జరిపామన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్ల భాయ్ పటేల్ స్ఫూర్తితో నిర్వహించిన హాఫ్ మారథాన్ పరుగు పోటీలల్లో తల్లిదండ్రులు, పలు పాఠశాల యాజమాన్యాలు తమ పిల్లలను ఉత్సాహంగా ఈ మారథాన్ ను తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అని ప్రతి ఒక్కరూ క్రీడా నైపుణ్యం, సూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. గతేడాది నిర్వహించిన మారథాన్ లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని మారథాన్ ను విజయ వంతం చేశారన్నారు.ఈ ఏడాది ప్రొద్దుటూరు ఖ్యాతిని ఇనుమడింప చేసేలా పట్టణంతో పాటు దేశంలోని పలు ప్రాంతాల క్రీడాకారులతో పాటు విశేషంగా కెన్యాకు చెందిన అథ్లెట్లు పాల్గొనడం ఆనందదాయకమన్నారు. సేవాంష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల్గొన్న క్రీడాకారు లందరికి టీ షర్ట్స్ అందించి నిర్ణీత దూరాన్ని పూర్తిచేసిన క్రీడాకారు లందరికి మెడల్స్, సర్టిఫికేట్లను అందించారు. విజేతలకు ఐఆర్ఎస్ రామనాథరెడ్డి, ఆయన సతీమణి యోగిత నగదు బహుమతులు అందచేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లేల లింగారెడ్డి, ఎస్ఆర్ ఐటి కళాశాల వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, డాక్టర్ కల్లూరు ప్రసాదరెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి లతో పాటు పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ పోటీలను సేవాంష్ ట్రస్ట్ అధ్యక్షురాలు లక్ష్మీకాంతమ్మ, కోశాధికారి వద్ది మురళీ, వ్యాయామ ఉపాధ్యాయులు నడిగడ్డ సుధాకర్, కోనేటి సుధాకర్ రెడ్డి ,బసిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, అహమర్ భాష, జిల్లా అథ్లెటిక్ సంఘంతో పాటు పలు కళాశాలల ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విద్యార్థులు, అధ్యాపకులుపర్యవేక్షించారు. పాల్గొన్న క్రీడాకారుకు ఉచిత, వసతి, అల్పాహారం, భోజనం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగానిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.




# చంద్రబాబు భద్రతపై అనుమానాలు ఉన్నాయి

## ఆయనకు హాని జరిగితే జగన్ రెడ్డి నిలువలేరు - టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జైలులో ప్రాణహాని ఉందని, జైలులో ఆయన భద్రతపై పలు అనుమానాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. ఆదివారం నాడు రాజంపేట పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు., ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ తిరుమల క్షేత్రంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావుకు ఆకాశం నుంచి ముప్పు ఉందని తెలిసి రక్షణ కల్పించారని, నేడు చంద్రబాబు విషయంలో ప్రాణహాని ఉందని తెలిసి కూడా ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టలేదని విమర్శించారు.బాబును అంతమొందిస్తామని నేరుగా ఎస్పీ కే లేఖ పంపినా జైలు సూపరిండెండెంట్ ఇది ఫేక్ అని కొట్టి వేయడం ఎవరిని మోసం చేయాలని ప్రశ్నించారు. బటన్ కెమెరాతోఅనునిత్యంబాబు కదలికలను ఫోటోలు తీసి బయటకు చేరవేస్తున్నారని, జైలుపై డ్రోన్ కెమెరాలు ఎగరవేస్తున్నారని, ఖైదీలకు గంజాయి పొట్లాలు విసురు తున్నారని.. ఆ జైలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉందని, అక్కడ తమ నాయకుడికిరక్షణఉండదని తేల్చి చెప్పారు. బాబుని అంతమొందించేందుకు వేలకోట్ల లో సుపారీ తీసుకుని ముంబై నుంచి 750 మంది సిద్ధంగా ఉన్నట్లు హన్స్ ఇండియాలో ప్రచురితమైన సమాచారాన్ని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. బాబును అరెస్టు చేసి 50 రోజులు దాటినా అధికారులు కోర్టుకు సాక్షాధారాలు సమర్పించలేకున్నారని, అక్రమ అరెస్టుకు ఇదే



నిదర్శనమని తెలిపారు. బాబు అరెస్టును కేంద్ర ప్రభుత్వంపై నెట్టివేసి చేతులు దులుపు కోవాలనుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఏసీబీ ఎవరి ఆధీనంలో ఉంటుందో తెలుసుకోలేనంత అమాయక స్థితిలో ప్రజలు లేరన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు.తమ నాయకుడికి ఏదైనా హాని జరిగితే బెంగళూరు, హైదరాబాద్, పులివెందుల లోని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గృహాలు కూడా నిలబడలేవని, జగన్ రెడ్డి దేశంలో ఎక్కడా నిలువలేరనిహెచ్చరించారు.కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజం గెలవాలి- కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమంలో టిడిపి నాయకులు...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో ఆదివారం రాత్రి7 గంటలకు నారా లోకేష్ పిలుపు మేరకు నిజం గెలవాలి కళ్ళు తెరిపిద్దాం జగనాసుర చీకటి పాలనకు నిరసనగా కళ్ళకు గంతలు కట్టుకుందాం. వాకిళ్లు, బాల్కనీలు, వీధుల్లోకి వచ్చి చంద్రబాబుకు మద్దతుగా "నిజం గెలవాలి" అని గట్టిగా అరుద్దాం కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో న్యాయం గెలిచి బాబు క్షేమంగా బయటకు రావాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కెవి రమణ,కేశవులు,కాలా మహేష్, గాండ్ల రెడ్డప్ప, సుధాకర్ నాయుడు,నారాయణ,రెడ్డప్ప,తంబళ్లశివన్న,ఆది, తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి**




మైదుకూరు మేజర్ న్యూస్ : జగనాసుర ఇక నైనా కళ్ళు తెరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ గారి పిలుపుమేరకు కళ్ళ తెరిపిద్దాం అనే పేరుతో నిరసన కార్యక్రమంలో కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలంఅయ్యవారిపల్లెగ్రామపంచాయితీలోనిరసన కార్యక్రమం చేపట్టినారు. ఇందులోగ్రామసర్పంచ్‌రహంతుల్ల,టిడిపికార్యకర్తలు, ప్రజలు, పాల్గొని కళ్ళుతెరిపిద్దాం. ఈగుడ్డిప్రభుత్వానికిఅన్నినినాదాలుచేస్తూ నిరసన తెలిపినారు.

# మానవత సేవలు అభినందనీయం

## - మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలు అభినందనీయమని మాజీ జడ్పీటీసీ సభ్యుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో మానవత మాసాంతర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎంతోమంది అనాథలు, అభాగ్యుల పట్ల బాధ్యతపరంగా వారికి అండగా నిలవడం ఆదర్శమన్నారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా మానవత ఆధ్వర్యంలో గుండె సంబంధిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించేందుకు సభ్యులందరూ తీర్మానించినట్లు సంస్థ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. గతంలో పేదలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఆయన గుర్తు చేశారు. త్వరలో గుండె సంబంధిత వ్యాధులపై మెగా క్యాంప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ మెడికల్ క్యాంపు విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు చల్లా బాలాజీ, ఉపాధ్యక్షుడు ముత్యాలయ్య, డైరెక్టర్లు డాక్టర్ రంగయ్య, డాక్టర్ రాజారాం, కోశాధికారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# గార్మి పండుగ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ యనమల సుధాకర్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో బెస్తవీధిలో ముస్లిం సోదరులుగార్మిపండుగనుఘనంగాజరుపుకున్నారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ హాజరయ్యారు ముస్లిం సోదరులు గార్మి పండుగ పురస్కరించుకొని భారీగా విందుఏర్పాట్లనుచేశారుప్రజలుఈకార్యక్రమానికి విరివిగా పాల్గొని జయ ప్రదం చేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు లేత్ మిషన్ షరీఫ్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రటరీ రాజీవ్ భాష దర్గా ప్రెసిడెంట్ బాబు మాజీ వార్డ్ నెంబర్ బాబు జిఎం భాష గంగ రహిమాన్ అమీర్ పాల్గొన్నారు

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా హరినాథ్

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యదర్శిగా చల పాటిహరినాథ్‌నుఎన్నుకున్నారు.ఆర్యవైశ్యరాష్ట్రమహాసభ గౌరవ అధ్యక్షులు టి.జి. వెంకటేష్ కర్నూలులో ఈ నియామక ఉత్తర్వులు హరినాథ్ కు అంద జేశారు.హరినాథ్‌మాట్లాడుతూరాష్ట్రకార్యదర్శిగా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఈ పదవి తనకు అప్పగించిన గౌరవ అధ్యక్షులు టీజీవెంకటేష్‌కు,ఆర్యవైశ్యమహాసభఅధ్యక్షులుచిన్న రామ సత్యనారా యణ, మాజీఅధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు



# ప్రజల కష్టాలు తీర్చలేని వైసిపి బస్సుయాత్ర, మోసపు యాత్ర

## జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాన్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తీవ్ర వర్షా భావం వల్ల ప్రజలు కష్టాలు పడుతుంటే అవేవీ పట్టించుకోకుండా వైకాపా నాయ కులు సామాజిక సాధికారిక బస్సు యాత్ర అంటూ ప్రజలను మోసం చేయడం వారికి సిగ్గుగా లేదా అని జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాన్ అన్నారు ఈ సందర్బంగా మాట్లాడుతూ వైసి పి ప్రభుత్వంచేస్తున్నమోసాలను ఎండ కడుతూ రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం వల్లప్రజలుగతంలోఎన్నడూ లేని విధంగా అష్టకష్టాలు పడుతు న్నార న్నారు. రైతుల్ని గాలికి వదిలేసి ప్రభు త్వం కాకమ్మ కథలు చెపుతూ మో సం చేస్తోందని ఆయన విమర్శిం చారు. వ్యక్తి ఏమైనా అవ సరం వస్తే సహాయం చేసే మంత్రి పత్తాలేకు ండా పోయాడుఅ న్నారు. ఉమ్మడి కడప జిల్లాలో ప్రధాన సాగు నీటి వనరులైన ప్రాజెక్టుల కింద పంటలు సాగు చేసి నీరు లేక రైతు లు పడ రాని పాట్లు తగిన పడుతు న్నారని ఆయనఆవేదనవ్యక్తం చేశారు. అన్న మయ్య ప్రాజెక్టు తెగి పోయి ప్రజలు రైతులు ఉండడానికి ఇల్లు లేక తినడానికి తింది లేక అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే వాటి గురించి ఎప్పుడు అయినా పట్టించు కున్నారామీప్రభుత్వంవచ్చాక అనేక మంది ముస్లిం మైనార్టీ లను చాలా ఇబ్బందులు పెట్టారు దానికి ఉదా హరణ మైదుకూరు లో ఓకముస్లిం కుటుంబం భూమిని స్థానిక వెసిపి నాయకుడు లాకు న్నాడు ఇలాగే అన్ని రకాల కులాలు మీద దాదులు చేయడం ఎవరు అయినా ఏ దురిస్తే తప్పుడు కేసులు పెట్టడం ఇదేనామీ సామాజిక నాయ్యం ప్రజల కు మీరు ఏమి చేశారని ఇలా చేస్తున్నారో మీరే దీనికి సమాధానం చెప్పాలి అన్నారు.

# ఎర్రగుడిపల్లి లో అభివృద్ధి పనుల పరిశీలన



**పులివెందుల మేజర్ న్యూస్ :** మునిసిపాలిటీ పరిధి లోని 15 వ వార్డ్ ఎర్ర గుడిపల్లి లో జరుగుతున్న డ్రైనేజీ పనులను మునిసిపల్ ఇంచార్జీ వై ఎస్ మనోహర్ రెడ్డి ,మునిసిపల్ చైర్మన్ శ్రీ వరప్రసాద్ తో కలిసి పరిశీలించడం జరిగి ంది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా త్వరిత గతిన పనులు పూర్తి చేయాలి అని గుత్తేదారుల ను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ పురుషోత్తం డేనియల్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి డిఈ సురేంద్ర మొదలగు వారు పాల్గొన్నారు

# మానవత స్వచ్ఛంద సంస్థ నెలవారీ సమావేశం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** మానవత స్వచ్ఛంద సంస్థ పులివెందుల శాఖ నెలవారీ సమావేశం ఆదివారం ఉదయం పెన్షనర్ను భవనంలో అల్పాహారం అనంతరం యస్. విశ్వనాథరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులు గా విద్యాధరివిద్యాసంస్థల అధిపతి శ్రీ భానుప్రకాశ్ మరియు టి.శ్రీనివాసులు మెజిస్ట్రేట్ సంస్థ చేపట్టిన కార్యక్రమాలు కొనియాడారు .మరియు సంస్థ పురోగతికిసహకారంఅందజేస్తాము అని చెప్పారు. మానవత కార్యవర్గసభ్యులు సంస్థ చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. డి.వి.కొండారెడ్డి అల్పాహారంను ఏర్పాటుచేసినందులకుమానవతస్వచ్ఛందసంస్థ తరపున వారి కి ధన్యవాదాలు తెల్పడము జరిగింది. మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెల్పుతూ జాతీయ గీతాలాపనతో సమావేశం ముగిసింది.



# చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి సైన్సు సంబరాలను జయ ప్రదం చేయాలని ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, ఖాసీమ్ వల్లి, మండల ప్రధాన కార్యదర్శి గుడిమె గురయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పోరుమామిళ్లలోని గ్రంధాలయములో లైబ్రేరియన్ అఫ్రిది ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు ప్రతిభా పరీక్షల పై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జె. వి. వి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో నవంబర్ 10న, మండల స్థాయిలో నవంబర్ 30న,జిల్లా స్థాయిలో డిసెంబర్ 17 న విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తా మన్నారు. 8,910వ తరగతి విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొని విజయవంతం చేయా లనివారు కోరారు. పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరెస్పాండెంట్లు సహకరించి చెకుముకి సైన్సు పరీక్షలను విజయవంతం చేయాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో జె.వివి నాయకులు ఇబ్రహీం, గఫార్, గ్రంధాలయ పాఠకులు యస్విత, జశ్విత, మున్నా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీకి బయలుదేరిన అమృత కలశాలు

## – గ్రామ జ్యోతి సొసైటీ అధ్యక్షురాలు సుభద్ర



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం నుంచి నెహ్రూ యువ కేంద్రం ఆదేశాల మేరకు గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో ఇంతకుముందు మట్టిన సేకరించడం జరిగింది.వివిధ పంచాయతీల నుంచి సేకరించిన మట్టిని ఎంపీడీవో భాను ప్రకాష్,గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో అమృత కలశ యాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కలశ యాత్రలో సేకరించిన మట్టిని ఈరోజు అమృత కలశాలతో ఢిల్లీకి బయలుదేరారు.ఆజాదిక అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి మట్టిని సేకరించి ఇందులో భాగంగా పంచాయతీ నుంచి మండల స్థాయి వరకు అధికారులు సేకరించిన అమృత కలశాలను గడప నెహ్రూ యువ కేంద్రం అధ్యక్షులు మనికంఠ,గ్రామ జ్యోతి సొసైటీ వ్యవస్థాపకురాలు సుభద్రకు,ఎంపీడీవో భాను ప్రసాద్ అమృత కలశాలను అందజేశారు. సేకరించి మట్టిని పెల్లికి విజయవాడ నుండి బయలుదేరిన ప్రత్యేక రైలు శనివారం ఉదయము విజయవాడ తూర్పు శాసనసభ్యులు బెల్లంపల్లి శ్రీని వాస్, మేయర్, కమిషనర్ కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఆదివారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకుంటామని,ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వ అధికారులకు,ఎన్వైకే కో–ఆర్డినేటర్ మణికంఠకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,ఇది తన పూర్వజన్మ సుకృతంగా భావించి ఈ మట్టిని నా చేతుల మీదుగా ఢిల్లీకి తీసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.నేను పుట్టిన ఊరు – మట్టిని,నేను చదివిన ఊరు మట్టిని,నేను పనిచేస్తున్న ఊరు మట్టినినాచేతులమీదగాఢిల్లీ తీసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో ఏనీ టైం మనీ మోడల్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల. మండలంలోని చంద్రగిరి. యూనిట్ ఈ. కొత్తపల్లి గ్రామంలో పి.ఆర్.పి.బ పి.ఆర్.పి బి, యామినిలత 30 సెంట్లులో ఎటిఎం మోడల్ వేయడం జరిగింది. మోడల్ ఉద్దేశం ఏనీ టైం అందుబాటులో ఆకుకూరల్లో కొత్తిమీర, పాలకూర,చుక్కకూర, గోంగూర, కాయగూరలు మిరప, టమోటా,బెండ. అలసంద. సజ్జ . గోరుచిక్కుడు, బెండ,చిక్కుడు, గడ్డ జాతిముల్లంగి, క్యారెట్టు, బీట్రూట్, తీగజాతి సొర, బీర, కాకర. పొలం చుట్టూ. అవిశా పెట్టించడం జరిగింది.ఈ మోడల్‌లో రైతుకు నిరంతరం ఆదాయం వచ్చేలా ప్లాన్ చేసి పెట్టించినామని. యూనిట్ ఇంచార్జ్ బంగారు శివయ్య. డొక్కా చంద్రశేఖర్, బి. యామినిలత మాట్లాడుతూ ఈ మోడల్ వలన రైతుకు 15 రోజుల నుండి ఆకు కూరల నుంచి ఆదాయం పొందవచ్చని అన్నారు. నెల తర్వాత నెల నుండి కూరగాయలలో ఆదాయం పొందవచ్చు అన్నారు. అందువలన దీనిని ఎనీ టైం మినీ మోడల్ అం టారు.ఈ కార్యక్రమంలో. రైతు. రవీంద్ర రెడ్డి యూనిట్ ఇంచార్జ్ , ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్,ఎం. ప్రవీన జి .లక్ష్మీదేవి, పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ కార్యకర్తల సమావేశం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ కార్యాలయం నందురాష్ట్రకౌన్సిలర్ సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 5 మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీజిఎల్ఐ ,పిఎఫ్, సరెండర్ లీవ్, ఫైనాన్స్ బకాయిలు,డిఎఅరియర్స్,పిఆర్సిఅరియర్స్ ను ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే జనరల్ కార్యదర్శి అన్వర్ భాష మాట్లాడుతూ నూతన పిఆర్సి కమిటీ విధి విధానాలు మరియు ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామి భూపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుబ్బయ్య ,అబ్దుల్ సత్తార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



మాట్లాడుతున్న టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి

# క్లస్టర్ యూనిట్ యువతకు శిక్షణ తరగతులు

## ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిలర్లు ఉచితం – టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** క్లస్టర్ యూనిట్ బూత్ తెలుగు యువతకు టిడిపి సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి తెలిపారు ఆదివారంజమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్, తెలుగు యువత, ఐటీడీపి, సభ్యులకు శిక్షణా తరగతులు సర్వసభ సమావేశం నిర్వహి ంచిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సంద ర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో నిలిచిపోయిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ను నవంబర్ 1వ తేదీ నుంచి 45 రోజులపాటు ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలతో ఇంటింటికి తిరిగి పేదలను సంపన్నులు చేయడమే టిడిపి ముఖ్య ఉద్దేశం అని ప్రజలకు తెలపాలన్నారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలు 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు నేరుగా వారి ఖాతాలో జమ చేస్తారన్నారు.తల్లికివందనంకింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15,000 తల్లికి వందనం ద్వారా అందజేస్తారన్నారు. దీపం పథకం ద్వారా సంవ త్సరానికి 3 సిలిండర్లు ఫ్రీగా అందిస్తారన్నారు.జిల్లా పరిధిలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారు అన్నారు. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తారన్నారు. యువగళం పేరుతో అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి, ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 ఆర్థిక సాయం అందిస్తారన్నారు. క్లస్టర్లు,యూనిట్,బూత్ సభ్యులు,టిడిపి శ్రేణులు ప్రతి ఇంటికి తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఒక్కొక్క కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో వివరించి బాట్,టెలిగ్రామ్ లలో చేయాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి 55 నెలలలో పేద మధ్యతరగతి వారిని తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. మహానాడులో మెనీ మెనీఫెస్టి ప్రకటించి భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో జిల్లా పర్యటనలు చేస్తుంటే చంద్రబాబు నాయుడుకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేసి 51 రోజు పూర్తవుతున్న ఒక్క ఆధారం చూపలేదన్నారు. మన నాయకుడు కడిగిన ముత్యం వలే బయటికి వస్తారన్నారు. క్లస్టర్ యూనిట్,బూత్ సభ్యులు ఓటర్ లిస్టు మీద అవగాహన ఉండి చేర్పులు మార్పులు ఉంటే చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి,జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ పరిశీలకులురామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అరుణ్ వర్ధన్ రెడ్డి, క్లస్టర్, యూనిట్, బూత్, తెలుగు యువత, ఐటీడీపీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓపెన్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్. అక్బర్ ఆలీ

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓపన్ స్కూల్ తరగతులను రాష్ట్ర సమన్వయకర్త ఎన్అక్బర్ఆలీఆకస్మికతనిఖీచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలను తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే విద్యను అభ్యసి స్తున్న వారికి పలు సూచనలుచేశారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు ఓపెన్ స్కూల్లో చదివిన వారికి అన్ని అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రామ సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# అధికారుల ఏకపక్ష చర్యలు : కడపలో ఉద్రిక్తత

**కడప సిటీ మేజర్ న్యూస్ :** కడప జిల్లా కేంద్రమైన కడప నగరంలోని స్థానిక యాకూబ్ సాహెబ్ మసీదు కాంప్లెక్స్, స్మశాన వాటికలో 12 అడుగుల మేర స్థలాన్ని తొలగించడానికి జిల్లా యంత్రాంగం, కడప కార్పొరేషన్ అధికారులు తీసుకున్న ఏకపక్షమైన చర్యలు ఉద్రిక్తతలకు కారణమయ్యా యని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ విమర్శించారు. చర్చల పేరుతో అఖిలపక్ష కమిటీ నేతలు, యాకూబ్ సాహెబ్ మసీదు కమిటీ ప్రతి నిధులన కు హామీ ఇచ్చి, మరోవైపు ఏకపక్షంగా కార్పొరేషన్అధికారులు రోడ్డు విస్తరణ, అభివృద్ధి పేరుతో మసీదు స్మశాన వాటికను తొలగించడానికి చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముస్లిం మనోభావాలు, ఇస్లాం మత సంప్రదాయాలు వంటి సున్నిత వ్యవహారా లను పరిష్క రించడంలో శాంతి భద్రతలకువిఘాతంకలిగించే స్థాయికి తీసుకు రావడం దారుణం అన్నారు . శుక్రవారం రాత్రి కేవలం అధికారుల ఏకపక్ష చర్యలపై ప్రశ్నించిన కొందరు అఖిలపక్ష నేతలను అక్రమంగా అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం ఎంతవరకు సబ బని ప్రశ్నిం చారు. గౌరవ హైకోర్టులో కేసు లు ఉన్నప్పటికీఅధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తు న్నారన్నారు. ఫలితంగా కడప నగరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని , దీనికి అధికారులు పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమస్యను శాంతియుతంగా, సామరస్యంగా పరిష్కరించుకుందామని కార్పొరేషన్ అధికారులు మొదటి స్థాయిలో జరిగిన చర్చల లో హామీ ఇచ్చారన్నారు. రెండో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చర్చించి పరిష్కారం చేద్దామని హామీ ఇచ్చారన్నారు. అధికారులు దీనికి విరుద్ధంగా , అకస్మాత్తుగా మసీదు స్మశాన వాటిక , షాపింగ్ కాంప్లెక్స్ లను తొలగించడానికి వందల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించి ఉద్రిక్త పరిస్థి తులు కల్పించడం సబబు కాదన్నారు . ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ హైకోర్టులో కేసులు నడు స్తున్నందున అధికారులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష ప్రతినిధి వహిస్తున్న జిల్లా కేంద్రం కడపలో ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం జరగడం దారుణమన్నారు. ముస్లింల పట్ల ఇద్దరు నేతలు కపట ప్రేమను నటిస్తున్నారని దీని ద్వారా అర్థమవుతుందని విమర్శించారు.



# ఉచిత కంటి పొర వైద్య శిబిరానికి విశేష స్పందన

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి పోరా వైద్య శిబిరానికి విశేషణ స్పందన వచ్చినది రాజంపేట మండలం ఆకేపాటి ఎస్టేట్ యందు జరిగిన ఈ శిబిరంనికి 120 మంది హాజరు గాక వారికి కంటి పొర పరీక్షించి వారిలో మొదటి విడత 35 మంది ఆపరేషన్ కొరకు చెన్నై శంకర్ నేత్రాలయ హాస్పిటల్ కు పంపడం జరిగింది మొదట ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి వచ్చి తన సందేశం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గ్రామాలలో ప్రజా సమస్యలతో తిరుగుతూ ఉన్నప్పుడు చాలామంది నిరుపేద ప్రజలు కంటి చూపు మందగించి నా దృష్టికి తేవడంతో ఈ నిరుపేద ప్రజలకు కంటి చూపు బాగా ఉండాలని ఉద్దేశంతో ఈ యొక్క శిబిరం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా మరో ముఖ్య విషయం నవంబర్ 5వ తేదీన ఆకేపాటి ఎస్టేట్లో మెగా ఉచిత అర్థో శిబిరం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లినేని రామ్మోహన్ నాయుడు పార్టీ నాయకుడు పోలి మురళీమోహన్ రెడ్డి పాపినేని విశ్వనాథ రెడ్డి జి వి సుబ్బరాజు గుండు మల్లికార్జున్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# నా కుమారుడు వివాహానికి విచ్చేయండి

## – ఎస్.ఏ కరిముల్లాకు ఎమ్మెల్సీ జఖియా ఖానం ఆహ్వానం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నవంబర్ 5వ తేదీన నంద్యాల పట్టణంలో జరిగే తన కుమారుడు వివాహానికి విచ్చేయాలని అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాకు ఏపీ శాసనమండలి వైస్ ఛైర్మన్ మరియు వైకాపా ఎమ్మెల్సీ జఖియా ఖానం వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఆదివారం మదనపల్లి పట్టణానికి విచ్చేసిన ఆమె ఎస్.ఏ.కరీముల్లా నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీన నంద్యాలలో వివాహం అనంతరం 9వ తేదీన రాయచోటి పట్టణంలో జరిగే వలీమాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.కావున తన కుమారుడు వివాహం మరియు వలీమాకు తప్పనిసరిగా హాజరు కావాలని ఎస్.ఏ.కరీముల్లా మరియు ఆయన సతీమణి14వవార్డుచైర్మన్‌షేక్‌షబానాలనుఆహ్వానించారు.అనంతరం ఎస్.ఏ. కరీముల్లా మాట్లాడుతూ ఎమ్మెల్సీ తన నివాసాని వచ్చి ఆహ్వాన పత్రిక అంద జేయడం ఆనందంగా ఉందని,కుటుంబ సమేతంగా ఆమె కుమారుడు వివా హానికిహాజరవుతామన్నారు.మాజీకౌన్సిలర్అస్మత్‌జాన్,సత్యనారాయణ మెడి కల్స్‌యజమాని సత్య,ఉర్దూ ఆకాడమీ ఉపాధ్యాయులు వార్డు ప్రజలు ఉన్నారు.

# ఆశ్రమానికి 100 కేజీలు బియ్యం విరాళం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంశ్రీ శ్రీ శ్ర దత్తగిరి నారాయణ తపోవన అభయాంజనేయ స్వామి ఆశ్రమం నందు ఉన్నటువంటి వృద్ధులకు చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల2002-2003 సంవత్సరపు పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 130 కేజీల మసూర బియ్యంని వారికి అందించడం జరిగింది అలాగే మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాల్ని కొనసాగిస్తామని పూర్వ విద్యార్థులు చెప్పారు ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ ముందుంటామని ఆ పూర్వ విద్యార్థులు అయి నటువంటి గారపాటి లక్ష్మీదేవి,ఆత్మారెడ్డి . చంద్రశేఖర్, శివ, వెంకీ, కేదర్ రవి, చంగల్ రాయుడు ఇంకా ఈ ఆశ్రమానికి పదవ తరగతి పూర్వ విద్యార్థు లందరూ తమ సహాయ సహకారాన్ని పూర్తిగా అందిస్తామని తెలియ జేశారు. ఆశ్రమం ధర్మకర్త నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ ఆశ్రమానికి సహాయం అందించడం నాకు ఎంతో సంతృప్తిని కలిగించిందని మీరు ఇలాంటి కార్యక్రమాలుఎన్నో చేయాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను తెలియజేసింది

# ఢిల్లీ చేరిన అమృత కలశాలు

**పులివెందుల మేజర్ న్యూస్ :** వైయస్సార్ జిల్లా నుంచి బయలుదేరిన అమృత కలశాలుఆదివారంఢిల్లీచేరాయి.ఆజాదీకాఅమృతమహోత్సవం కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ జిల్లా నుంచి వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మట్టి కలశాలని తీసుకొని శుక్రవారం కడప జిల్లా నోడల్ అధికారి మొమ్మెల రాజు ఆధ్వర్యంలోబయలుదేరినఈ స్వచ్ఛంద సంస్థల బృందం ఆదివారం మధ్యాహ్న ప్రాంతానికి ఢిల్లీ చేరుకుంది అక్కడ సోమ మంగళ వారాలలో అమృత కలశాలకుసంబంధించినకార్యక్రమాలుఉంటాయన్నారు.అనంతరం నవంబరు మూడవతేదీనతాముఢిల్లీ నుంచి విజయవాడ అటు నుంచి వైయస్సార్ జిల్లాకు చేరుకుంటామని సభ్యులు వెల్లడించారు. అమృత మహోత్సవ కార్యక్రమంలో అమృత కలశాలను ఢిల్లీకి తీసుకెళ్లడం తమకెంతో స్ఫూర్తినిచ్చిందన్నారు.



# చంద్రబాబుకు సంఘీభావంగా నిజం గెలవాలి కార్యక్రమం...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీలో టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా కళ్ళు తెరిపిద్దాం నిరసన కార్యక్రమం టీడీపీ శ్రేణులు చేపట్టారు. తంబళ్లపల్లి టీడీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో ఆదివారం రాత్రి స్థానిక జ్యోతి బస్టాండ్ లో మండల టీడీపీ నాయకులు చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు మద్దతుగా కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ జాతీయఅధ్యక్షుడునారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ నుండి వీలయినంత త్వరగా బయట రావాలని ఆయనకు మద్దతుగా నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా కళ్ళు తెరపిద్దాం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, బి. కొత్తకోట పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం డి మస్తాన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుకుమార్, మాజీ ఉపసర్పంచ్ షమీఉల్లా, టీడీపీ నాయకులు కుడుం రంజిత్ కుమార్, దేవుడు నాగరాజు, గట్టు భాస్కర్ రెడ్డి, శిల్ప ఆంజి, ఆనంద్, ఫాజిల్, సూరి, రియాజ్ అలీ ఖాన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# జనసేన పార్టీతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

– నియోజకవర్గం నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని నియోజక వర్గం నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు. పట్టణంలోని, బర్మా వీధిలో గల స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో దాదాపు 100 మంది యువత జనసేన ఆశయాలను, సిద్ధాంతాలను నచ్చి రాష్ట్ర భవిష్యత్తుకు పవన్ కళ్యాణ్ దిక్కు అని జనసేన పార్టీలో చేరడం జరిగింది.ఇందులో భాగంగా మదనపల్లి జనసేన విద్యార్థి విభాగం గోడపత్రికలను శ్రీరామ రామాంజనేయులు అధ్యక్షతన విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత ఆధ్వర్యంలో శ్రీరామ రామాంజనేయులు అధ్యక్షతన సుప్రీం, హర్ష,షేక్ సోనుల సహకారంతో శ్రీరామ రామాంజనేయులు మరియు దారం అనిత వారికి జనసేన కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా యువత ఈ ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెడుతూ తమకు జరుగు తున్న అన్యా యాన్ని నష్టపోతున్న విధానాన్ని సభాముఖంగా వివరించారు.ఈ సంద ర్భంగా తమ భవిష్యత్తు పవన్ కళ్యాణ్ తోనేనని యువత ముక్తకంఠంతో నినదించారు. యూనస్ ఖాన్ అనే ఒక నిరుద్యోగి చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకునే ఆలోచిం పజేసేలా చేసింది. జనసేనకు అండగా ఉంటామని యువత ఏకగ్రీవంగా తీర్మానించారు. శ్రీరామ రామాంజ నేయులు మాట్లాడుతూ ఇక్కడ చదువుకొని,పక్క రాష్ట్రాల్లో పని చేయాల్సిన కర్మ ఒక తెలుగు వాళ్లకు మాత్రమే ఉందని,ఆ ధోరణి మారాలని మనం మారినప్పుడే ప్రభుత్వం మారు తుందన్నారు.దారం అనిత మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భవిత అని నిరంతరం యువత కోసం పవన్ కళ్యాణ్ ఆలోచిస్తారని వారిని సక్రమ మైన మార్గంలో నడిపించినప్పుడే దేశం ముందుకు పోతుంద న్నారు.ఈ సందర్భంగా దేశమంటే కలలు గనే యువత అనిశ్రీశ్రీ చెప్పినఒకసూక్తి అనిత చెప్పారు. ఈ కార్యక్రమంలో సుప్రీం హర్షను అధ్యక్షునిగా, జనసేన సోనును ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన మదనపల్లి నాయకులు రామాంజ నేయులు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,మదనపల్లి సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,యువ నాయకులు శ్రీరామ హరిహరణ్, జనసేన సీనియర్ మహిళా నాయకురాలుచామంతుల మల్లికా, మదనపల్లెపట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు కోటకొండ చంద్రశేఖర్, ధరణి, అనిల్ కుమార్, తొక్కోళ్లశివ,మైనారిటీనాయకులు జాఫర్ ,అయాజ్, 100మంది యువకులు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


# చంద్రబాబు సంకెళ్లు బద్దలు కావాలి

చీకటి పాలనకు చరమగీతం పాడదాం – కమలాపురం టిడిపి నాయకులు..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకెళ్లు బద్దలై రాష్ట్రంలో ఉన్న జగన్నాసురుని చీకటి పాలనకు చరమగీతం పాడుదామంటూ తెలుగుదేశం పార్టీ కమలాపురం మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి రాఘవరెడ్డి, వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, కడప పార్లమెంట్ టీడీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి అధిష్టానం పిలుపుమేరకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు అక్రమంగా వేసిన సంకెళ్లు బద్దలు కావాలని పేర్కొన్నారు. నిజం గెలవాలి అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి రామచంద్రారెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి తెలుగుయువతసెక్రెటరీకొప్పల చిట్టిబాబు, కమలాపురనియోజకవర్గటిడిపిఎస్సీసెల్ ఉపాధ్యక్షులు మెరిన్ప్రసాద్,నాయకులుపార్టీకార్యకర్తలు పాల్గొన్నారు..



# చంద్రబాబుని అక్రమ అరెస్టులుతో ఆపలేరు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టులు ఆపలేరని మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్లు కూడలిలో టిడిపి కార్యకర్తలు మైనార్టీ నాయకులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్యాయాలు అక్రమాలు పల్లె నుంచి పట్టణాల వరకు వ్యాపించాయని 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని వైసీపీ పార్టీని తరిమి కొడతారని ఆయన అన్నారు. ఇప్పటికే వైయస్సార్ పార్టీ పై ప్రజలు నిప్పులు చెలరేగుతున్నారని తొందరలో ఇంటికి పంపిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ,బీసీ సెల్‌కార్యదర్శిబడుగువాసుదేవుడు,మంజూర్ రాఘవేంద్ర,తరుణ్‌యాదవ్,గౌస్‌పీర్, రెడ్డప్ప రెడ్డి చినరాయుడు నవాజ్ పాల్గొన్నారు



# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేద్దాం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** దేశంలోగర్వించదగ్గ గొప్ప చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటియుసి అని జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ పేర్కొన్నారు. పోరుమామిళ్ళలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొట్ట మొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశవాణిజ్యరాజధాని ముంబాయి నగరంలోపురుడు పోసుకున్న దన్నారు.మొదటిప్రపంచయుద్ధం జరుగుతున్న రోజులలో కార్మికుల రక్తతర్పణంనుండి ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు.భారత దేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని ముందుగానే అడిగిన కార్మిక సంఘం, పోరాటాల ద్వారా అనేక చట్టాలను తీసుకు వచ్చిన సంఘం 8 పనిగంటలు సాధించి కోవడం జరిగిందన్నారు. నేడు కేంద్ర రాష్ట ప్రభుత్వాలు అను సరించే కార్మిక వ్యతిరేక రాజకీయ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేయడంలో రోజురోజుకు ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను కుదించుకుపోతుంద న్నారు. అక్టోబర్ 31న ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకుఆటో,హమాలి, ఆశ, అంగన్వాడి, పంచాయతీ, మిడ్ డే మీల్స్, గ్రీన్ అంబాసిడర్, సివిల్ సప్లయర్ హమాలి, తది తర రంగాల కార్మికులందరూ సిద్దం కావాలి పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ నాయకులు ప్రభాకర్, పేరయ్య, కేశవులు పాల్గొన్నారు.

# ఐరన్ మ్యాన్ ఐక్యత పరుగు పోటీలో పాల్గొన్న బాలవీరారెడ్డి




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు పట్టణంలో ఆదివారం జరిగిన ఐరన్ మ్యాన్ ఐక్యత పరుగు పోటీలోభాగంగా 5 కిలోమీటర్ల పరుగు పోటీలో పాల్గొన్న సైనిక సంక్షేమ సంఘం ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి 56 సంవత్సరాల వయస్సులో విజయవంతంగా పూర్తి చేశారు. అలాగే మెడల్ మరియు ప్రశంసాపత్రం అందుకున్నారు.

# బంకును తొలగించాలని నిరసన

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రభుత్వ స్థలములో నెలకొల్పిన బంకును తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ఆదివారం నాడు దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్, సబ్ రిజిస్టర్ కార్యాలయం మరియు తాసిల్దార్ కార్యాలయం కూడలిలో నిరంతరం రద్దీగా ఉండే ప్రభుత్వ స్థలంలో పోలీస్ స్టేషన్కు అడ్డంగా బంకు ఏర్పాటు చేయడం దారుణమని ప్రజలకు అసౌకర్యంగా ఉండే ఇలాంటి చర్యలను నాయకులు ప్రోత్సహించడం దుర్మార్గమని తక్షణం బంకును తొలగించడానికి రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు మున్సిపల్అధికారులుచర్యలుచేపట్టాలనిడిమాండ్ చేశారు.సిపిఐ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ ఆటోలకు టూవీలర్ వాహనదారులకు ఈ బంకు ఇబ్బందికరమని దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి వెలగచర్ల శివయ్య మాదిగ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి వై. చిన్నయ్య, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు దస్తగిరి, చంద్ర కుమార్,మాలమహానాడునాయకులునాగరాజు,గోపాల్, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు విజయరాణి, అంతయ్య, పాల్గొన్నారు



# నారా లోకేష్ బాబు పిలుపు మేరకు..జగనాసుర చీకటి పాలనకు వ్యతిరేకంగా కళ్ళు తెరిపిద్దాం..

– కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిజాన్ని గెలిపించేందుకు కళ్ళు తెరిపిద్దాం అంటూ నిరసన



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పిలుపు మేరకు జగనా సుర చీకటి పాలనకు , దుష్ట దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిజాన్ని గెలిపించేందుకు కళ్ళు తెరిపిద్దాం అనే నిరసన కార్యక్రమాన్ని ఖాజీపేట మండలం, దుంపల గట్టులోని తెదేపా సీనియర్ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెద్యంవెంకటసుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెద్యం చంద్రశేఖర్ రెడ్డి స్వగృహం ఆవరణలో ఆదివారం రాత్రి 7:00 నుండి 07:05 నిమిషాల వరకు తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెద్యం వెంకటసుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెద్యంచంద్రశేఖర్ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు పాల్గొనగా తెలుగుదేశం పార్టీ జెండాలు, ప్లకార్డులు చేతబట్టి తీవ్ర నిరసనను, ఆందోళన వ్యక్తపరిచారు. సాక్షాలు ఆధారాలు లేకుండా తిదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను జైలుకు పంపాక నిజానికి పాతరేసి సాక్షాలు సేకరించేందుకు పూనుకోవడం జగనాసుర చీకటి పాలనకు, రాక్షస పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని వారు నిరసన వ్యక్తపరిచారు. వైసీపీ చీకటి పాలన నుండికళ్ళుతెరిపించేందుకే కళ్ళు తెరిపిద్దాం అంటూ నిరసన వ్యక్తపరు స్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రం లో నిజాన్ని గెలిపిం చేం దుకు, అభివృద్ధిని ఆకాం క్షించడం అంటే తెదేపాను గెలిపించి, చంద్ర బాబు నాయుడును ముఖ్య మంత్రిని చేయడమేనని రెద్యం సోదరులు విషదీకరించారు. వచ్చే ఎన్నికల్లో చావో రేవో తేల్చు కునేందుకు ప్రతి తెదేపా నేత కార్య కర్త, ప్రత్యక్షంగా పోరాటం చేయకపోతే చరిత్రహీను లవుతారని రెద్యం సోదరులతీవ్రంగాహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వంలోనే విద్యుత్ సంస్కరణలు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్ అందించినప్పుడే పారిశ్రామిక, వ్యవసాయ సేవారంగాలు రాష్ట్రపురోభివృద్ధికి అండగా నిలుస్తాయని, ఆర్థికవ్యవస్థకు వెన్నముక లాంటి విద్యుత్ రంగానికి తొలిప్రాధాన్యమిచ్చి ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కమ్ లాంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు ప్రభుత్వం నుండి ప్రోత్సహకాలు అందించడమే కాకుండా అవి నష్టపోకుండా వాటికి స్వతంత్రంగా వ్యవహరించే రెగ్యులేటరీ వ్యవస్థను ఏర్పాటుచేసి తద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచడమేకాకుండా తన పాలనలో వరుసగా మూడు సంవత్సరాలు కరువు తాండవించినా, వర్షాలు పడకపోయినా నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ ను ఒప్పించి సింహాద్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా 4500 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచి, దేశీయరంగానికి 24 గంటలు విద్యుత్ సరఫరా మరియు అన్నదాత రైతన్న వ్యవసాయరంగానికి 7 గంటలు ఉచిత విద్యుత్ అందించి సంక్షోభం లో కూడా సమర్థత చాటుకుని పనిచేసే జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దేశంలోనే మిగులు విద్యుత్ గల రాష్ట్రాలలో మన ఆంధ్రప్రదేశ్ ను 3 వ స్థానంలో నిలిపితే, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైఎస్.జగన్మోహన్ రెడ్డి తాను యిచ్చిన హామీలన్నీ పక్కనపెట్టి, పక్కరాష్ట్రాల నుండి అధికధరలకు విద్యుత్ కొంటూ యిప్పటికి 9 సార్లు విద్యుత్ ధరలు పెంచి ప్రజలను వీరబాదుడు బాదడాన్ని ప్రజల తరపున ప్రశ్నించిన చంద్రబాబు నాయుడిని అక్రమకేసులు పెట్టి అరెస్ట్ చేయించి నందుకు నిరసనగా పట్టణ నందమూరి యువసేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన వరుస నిరసనదీక్షలలో భాగంగా 50 వ రోజు స్థానిక హౌసింగ్ బోర్డ్ నందలి 33/11కెవి ఉపవిద్యుత్ కేంద్రం వద్ద చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా బయటకు రావాలని బాబు తోనే మేము అంటూ ప్లకార్డులు(ప్రకటనా పత్రాలు) పట్టుకుని ఆయనకు సంఘీభావం తెలిపిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగు యువతకార్యనిర్వాహకకార్యదర్శి కూనపురి రాము నాయుడు, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగానికి జీఎస్టీ మినహాయింపునివ్వాలి

– జనసేన నాయకులు రాందాస్ చౌదరి డిమాండ్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చేనేత రంగానికి జీఎస్టీ నుండి మినహాయింపునివ్వాలని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి డిమాండ్ చేశారు.ముందుగా మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లిలో పురం నగేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ 34వ వార్డులో గత మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసి జనసేన పార్టీ కోసం నిరంతరం కష్టపడే నిబద్ధత కలిగిన నాయకుడు పురం నగేష్ అని కితాబు నిచ్చారు.మున్సిపల్ ఎన్నికలలో ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగని జన సైనికుడికి ఇంటింటా అపూర్వ స్పందన వచ్చిందన్నారు.వైసిపివిముక్త ఆంధ్ర ప్రదేశ్,వైసీపీ విముక్త మదనపల్లె,వైసీపీ విముక్త రాజంపేట పార్లమెంటు ధ్యేయంగా జనసేన పని చేస్తోందని,ప్రజా సంక్షేమాన్నిగాలికివదిలేసిఅమాయకులపైదాడులు, దౌర్జన్యాలతో పాలన సాగిస్తున్న వైసిపికి కాలం చెల్లిందని ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.అనంతరం చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను గురించి అడిగి తెలుసుకొని జనసేన – టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే చేనేత కార్మికుల సమస్యలు తీరుతా యని భరోసానిచ్చారు. చేనేత పరిశ్రమకావాల్సినముడిసరుకులపై రాయితీ అందిస్తామని, విరివిగా రుణాలు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు, చంద్రశేఖర,గడ్డం లక్ష్మీపతి,అర్జున,జవిలి మోహన్ కృష్ణ,నాగ,రాజా రెడ్డి,నరేష్,కల్లూరు లక్ష్మి నారాయణ,రెడ్డి శేఖర్ రెడ్డి, నవాజ్, జనార్దన్, నాగరాజు, హరిబాబు, నరసింహ,సుధాకర్ పాల్గొన్నారు.

# సర్వేయరుపై దాడికి యత్నించిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి

– టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,పీలేరు తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ రెడ్డెప్పపై దాడికి యత్నించిన అధికార వైఎస్ఆర్సిపి నాయకులను అరెస్టు చేయాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోర్టు వివాదంలో ఉండే భూమికి తాను ఎంజాయ్ మెంట్ సర్టిఫికేట్ ఇవ్వడం కుదరదన్న సర్వేయర్ రెడ్డప్పపై వైసిపి నేతలు దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించారు.సర్టిఫికెట్ ఇవ్వకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించి అసభ్య పదజాలంతో దూషించడం బాధాకర మన్నారు.వైకాపా పాలనలో అధికారులకే రక్షణ కరువైందన్నారు.తాము చెప్పినట్లు నడుచుకోని అధికారులను ఇబ్బంది పెట్టడం, వేధించడం, భయభ్రాంతులకు గురి చేయడం వైకాపా నాయకుల వైఖరికి నిదర్శన మన్నారు. నిజాయితీగా పని చేయ డమే అధికారులు తప్పా అని ఆయన ప్రశ్నిం చారు.అధికారులు ,ప్రతిపక్ష నాయకులకే రక్షణలేని ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా ఇటువంటి విధానాలను వైసిపి నాయకులు మానుకోవాలని హితవు పలికారు.ఈ ఘటనపై సర్వేయర్ రెడ్డెప్ప స్థానిక పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయగాపోలీసులుకేసునమోదు చేశారన్నారు. సర్వేయరుపై దాడి చేసిన వైసిపి నాయకులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగులను మోసం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు



## సమావేశంలో ఎస్టియు నేతలు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** 2019 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని ఎస్టీయు రాష్ట్ర కార్యవర్గసభ్యులు మల్లు రఘు నాథరెడ్డి,కె.బాలగంగిరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పోరుమామిళ్ల లోని ఎస్టీయు భవన్ ఆవరణలో రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఎస్టీయు రీజనల్ వార్షిక కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆనాటి ప్రతిపక్ష నేత,నేటి ముఖ్యమంత్రి అధికారంలోనికి వచ్చిన వెంటనే సకాలంలో పీఆర్సీ,డిఎలు ఇస్తామని, సిపియస్ ను రద్దుచేసి,ఓపియస్ ను అమలు చేస్తామని చెప్పి,తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే మాట తప్పి మడమ తిప్పి ఉద్యోగులను నిట్టనిలువునా మోసం చేసి నట్టేట ముంచేవిధంగా ప్రవర్తించడం అన్యాయ మన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయులు తమ జీతాలనుండి మినహాయించుకుని పొదుపు చేసుకున్న జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు,ఫైనల్ పేమెంట్లకోసం ధరఖాస్తు చేసుకున్న వారు ఆ చెల్లింపుల కోసం నెలల తరబడి, సంవత్సరకాలంగా కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తూ,ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ఇచ్చినహామీమేరకుఓపియస్‌ను అమలు చేయకుండా ఉద్యోగుల జీవితాలకు ఏమాత్రం గ్యారెంటీలేని జిపియస్ ను అమలు చేస్తామని చెప్పడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శన మన్నారు. గత నాలు గున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగంలో తాత్కాలిక నిర్ణయాలతో ప్రయోగశాలగామార్చి, భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. ఆంగ్ల మాధ్యమం అని చెప్పి,ఇపుడు సిబిఎస్ఇ, బైజూస్,టోఫెల్,ఐబిల పేరుతో చేస్తున్న ప్రయో గాలు విద్యారంగంలో తీవ్ర గందరగోళానికి తెరదీ స్తున్నాయన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాలతో ప్రభు త్వపాఠశాలలు ఖాళీ అవుతున్నా యన్నారు. తదనం తరం కలస పాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండల శాఖలకు నూతన కార్య వర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రమాణస్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరు మామిళ్ల ఎంఇవోలు సునీల్ కుమార్, రత్నస్వామి,మస్తాన్ వలి, నిర్మల, జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులుపి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్య, ప్రధానో పాధ్యాయులు కొండిశెట్టి,కవిత,రాష్ట్రకౌన్సిల్‌సభ్యులుబాలరాజు, సంగమేశ్వరరెడ్డి, వాకాచంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, చంద్రహాసరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, బద్వేలు రీజనల్ కన్వీనర్‌నరసింహారెడ్డి,జిల్లాకార్యవర్గ సభ్యులు నాలుగు మండలాల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మరియ తల్లి జీవితం మానవాళికి ఆదర్శం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** మరియతల్లి జీవితం ప్రపంచమానవాళికి ఆదర్శం అని పోరుమామిళ్ల డీన్ రెవ.ఫాదర్ జాలా విజయభాస్కర్ అన్నారు. టేకురుపేటలోని పునీత జోజప్ప గారి దేవాలయంలో జపమాల మాత మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఏర్పాటు చేసినటువంటి దివ్య బలి పూజ లో పాల్గొని సందేశం అందించారు. ప్రేమ, దయ, స్వచ్ఛత, సేవ కలుషితం లేని మనసుకు ప్రతి రూపమే జపమాల మాత ఉన్నారు. ప్రతిరోజు జపమాల ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఆనందము కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టేకురు పేట విచారణ గురువులు రెవ. ఫాదర్ అనిల్ వీరి ఆనందరావు టీచర్ బద్వేల్ విచారణ గురువులు విజయరావు దేవరాజు, గురువులు, కన్య స్త్రీ లు, విచారణ పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కావలి పట్టణంలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తారీఖున కావలి పట్టణంలో ఆర్టీసీ డ్రైవర్ పై కొందరు దుండగులు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచి అవమానపరచడం జరిగింది ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బద్వేల్ ఏపీ పిటిడి ఉద్యోగులు ఎంప్లాయిస్ యూనియన్ వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడిగా గేట్ మీటింగ్‌ఎంప్లాయిస్ యూనియన్ బద్వేల్ డిపో సెక్రటరీ బిపి నరసింహులు అధ్యక్షతనగేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్వి సుబ్బయ్య సుందరయ్యలు ఉమ్మడిగా మాట్లాడుతూవారు మాట్లాడుతూ సహనానికి మారుపేరైన ఏపీ టీటీడీ ఉద్యోగి అయిన డ్రైవర్ పై అమానుషంగా దాడి చేయడం కనిపించదగ్గ విషయమని ఈ విషయంలో దాడి చేసిన దుండగులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఇలాంటివి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఇటు యజమాన్యంపై అటు ప్రభుత్వంపై ఉన్నదని ఇలా దాడి చేయడం వలన మేము సమాజంలో ఉద్యోగాలుఎలా చేయగలమని వారన్నారు అసలు ఏపీ టీటీడీ ఉద్యోగులు నిత్యం జనంలో ఉంటారని వారు సహనానికి మారుపేదని అనేక రకమైనటువంటి ఎదుర్కొని సామాజిక సేవలో సమాజాన్ని ప్రగతి పథకంలో నడిపించడంలో కీలక భూమిక పోషిస్తారని అటువంటి ఉద్యోగులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా మా ఆవేదనను అర్థం చేసుకొని మా హక్కులను కాలరాయకుండా సమాజంలో ఇలాంటి దాడులు జరగకుండా అవమానాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్యోగుల జోలికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని వంటి విషయాలను తక్షణమే నోటీసు బోర్డులో యందు ఉంచి విస్తృత ప్రచారాన్ని సమాజంలోకి జనంలోకి పంపించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ బద్వేల్ డిపో అధ్యక్షులు కొండయ్య ఇరుపోదు శ్రీనివాస్ వర్మ గంగయ్య వైయస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బాలరాజు ప్రకాశం తదితర ఉద్యోగులు పాల్గొన్నారుఈ కార్యక్రమానికి విఐపియుసి సిఐటియు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని నాయకులు పాల్గొని ప్రసంగించారు

# రాయలసీమలో మెరిసిన యువ సచిన్ యోగానంద



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రాయలసీమలో మెరిసిన యువ సచిన్ యోగానంద"మట్టిలో మాణిక్యం వలే కరువు సీమలో ఓ ఆణిముత్యం మెరిసింది.తండ్రి ఓ సాధారణ రిపోర్టర్ కొడుకు క్రికెట్లో చిచ్చర పిడుగు. మైదు కూరు మండలం యాపరాల పల్లె గ్రామానికి చెందిన కసెట్టి చంద్ర మోహన్ ,శ్రీదేవి ల కుమారుడు జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యాడు.యోగానంద ప్రస్తుతం బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.జాతీయస్థాయి అండర్- 14 క్రికెట్ పోటీలలో మండల,జిల్లా,రాష్ట్రస్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిచాడు గోవాలో జరిగే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఓ సాధారణ గ్రామ స్థాయి క్రీడాకారుడు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల యోగానంద కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే

# ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర జయప్రదం చేయాలి

**కలసపాడు మేజర్ న్యూస్ :** లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధికై భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త ప్రజారక్షణభేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం కలసపాడు మండలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలసపాడు పోలీస్ స్టేషన్ ముందు కరపత్రాల విడుదల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సగిలి. గురయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తున్న రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, విభజన హామీల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నేటికి అమలు కాలేదని, రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేసిన బిజెపి విభజన హామీలు అమలు చేయకపోగా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తుందని, దేశంలో బిజెపి విద్వేషాలు రాజేస్తుందని, మైనార్టీలకు భద్రత లేకుండా పోతుందని, కార్మికుల హక్కులను కాలరాసేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, రాష్ట్రాల హక్కుల్ని హరిస్తూ ఏకపక్షంగా నిర్ణయాలను రుద్దుతుందని, దేశంలో విద్యా, వైద్యం ప్రైవేటుకరించడం వలన సామాన్య మధ్య తరగతి ప్రజానీకానికి అవి భారంగా మారాయని, ప్రభుత్వ రంగాన్ని ప్రజల ఆస్తుల్ని అంబానీ- ఆదానిలకు దోచిపెడుతుందని తద్వారాదేశంలో నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కార్పొరేట్ సేవలో తరిస్తూ కృష్ణపట్నం ,గంగవరం మేజర్ పోర్టులతో పాటు రాష్ట్ర ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని, రాజధాని నిర్మాణాన్ని పూర్తిగా గాలికి వదిలేసి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల జపం చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం చెప్పిన విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తూ విద్యుత్తు స్మార్ట్ మీటర్ల పేరుతో, మోటార్లకు మీటర్ల పేరుతో, ఆస్తి పన్ను నుంచి చెత్త పన్ను వరకు అనేక భారాలు ప్రజలపై మోపుతున్నారని, నూతన విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రులు నామమాత్రంగా తయారవడంతో కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీకి సామాన్యులు బలైపోతున్నారని లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షన్ విషయంలో



ఇచ్చిన హామీని తుంగలో తొక్కారనిఅంగ న్వాడి, ఆశా,కాంట్రాక్ట్- అవుట్సో ర్సింగ్ ఉద్యోగులకు చేసిన వాగ్దానాలన్నీ గాలికి ఎగిరిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి ఏ లక్ష్యంగా సిపిఎం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రక్షణ భేరి పేరుతో రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర నిర్వహిస్తుందని ఈ బస్సు యాత్ర నవంబర్ ఒకటో తేదీన బద్వేల్ ప్రాంతానికి చేరుకోనున్న సందర్భంగా నాలుగు రోడ్ల సెంటర్లో జరిగేభారీబహిరంగసభలో ప్రజానికమంతా పాల్గొని జయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కలసపాడు కమిటీ సభ్యులు ,డి. ప్రవీణ్ కుమార్, నాగర్ వల్లి, ఉషన్ పీరా, అబ్బురామ్, నాని కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ అధ్యాపకులు,విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్షలు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్డ్ లెర్నింగ్ (ఎన్ పీటీఈఎల్) మరియు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను 3 రోజుల పాటు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలో 5244 మంది నమోదు చేసుకోగా 5009 మంది హాజరయినట్లు ఆయన అన్నారు.వివిధ సబ్జెట్లలో ఆన్లైన్ పరీక్షలను ఎన్ పీటీఈఎల్ వారు సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు.ఈ పరీక్షలలో ఉతీర్ణులయిన విద్యార్థులకు ఆన్లైన్ సర్టిఫికెటును ఎన్ పీటీఈఎల్ వారు అందజేస్తారని,ప్రతి ఏటా తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

